క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
హైదరాబాద్
18-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:178
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# రేవంత్ రెడ్డి భూముల అస్త్రం!





రేవంత్ రెడ్డి భూముల అస్త్రం బిఆర్ఎస్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తోందా? ఫామ్ హౌస్ లెక్కలన్నీ బయటకు వస్తాయని భయపడుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. తెలంగాణ శాసనసభ వేదికగా నిషేధిత భూముల జాబితా, ధరణి పోర్టల్ నిర్వహణపై జరిగిన చర్చ రాష్ట్ర రాజకీయాల్లోనే ప్రాధాన్యత సంతరించుకుంది.

## డైవర్షన్ పాలిటిక్స్ అంటున్న విపక్షం

## డ్యామేజ్ తప్పదు అంటున్న విశ్లేషకులు

## ఆందోళనలో బిఆర్ఎస్ శ్రేణులు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

గత కొన్ని వారాలుగా 22a జాబితాలో ప్రైవేటు భూములు చిక్కుకున్నాయి అంటూ భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ చేసిన ఆరోపణలకు సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి చెందిన భూకమతాలు, ఎర్రవల్లి ఫామ్ హౌస్ పరిసరాల్లోని సర్వే నెంబర్ల వివరాల ను బహిర్గతం చేయడం ద్వారా ప్రతిపక్షాలు లేవనెత్తిన విమర్శనాత్మక శాస్త్రాన్ని తిప్పి కొట్టే ప్రయత్నం చేశారు.

- మిగతా 3వ పేజీలో

# తెలంగాణ సర్కార్ దూకుడు!

## కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చేందుకు రెవెన్యూ యంత్రాంగం రెడీ

## రికార్డుల ప్రాథమిక పరిశీలన పూర్తయిన వెంటనే రంగంలోకి..

## రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కెసిఆర్ ఫామ్ హౌస్ కేంద్రంగా ఉన్న ఎర్రవల్లి భూముల వివాదంలో విచారణను ప్రారంభించింది.

- మిగతా 2వ పేజీలో



# మాజీ మంత్రి అవంతి యూటర్న్!

## వైసీపీలో చేరే అవకాశం

### ఆయన కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్న అగ్ర నేతలు

### పార్టీలోకి వస్తే భీమిలి బాధ్యతలు

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఉత్తరాంధ్ర రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక

# న..మో స్తుతి!

## సామాన్యుడి నుంచి ప్రపంచ స్థాయినేతగా..

## జాతి మెచ్చిన బలమైన నాయకుడిగా..

## 25 ఏళ్ల పాటు సీఎంగా, ప్రధానమంత్రిగా

## 76వ పడిలోకి నరేంద్ర మోడీ

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:**

నరేంద్ర మోడీ.. గత పుష్కరకాలంగా బలంగా వినిపిస్తున్న మాట. గత 25 సంవత్సరాలుగా తనకంటూ ఒక రాజకీయ ముద్రను చాటుకుంటూ.. భారత ఖ్యాతిని ప్రపంచ నలుమూలల బలంగా చాటి బలమైన నాయకుడిగా అవతరించారు. గుజరాత్ లోని వాద్ నగర్ లో ఓ సామాన్య కుటుంబంలో జన్మించిన నరేంద్ర దామోదర్ దాస్ మోడీ తన పట్టుదల, స్వయంకృషితో ప్రపంచస్థాయి నాయకుడిగా ఎదిగారు.



# బిఆర్ఎస్ ఆత్మరక్షణ!

## భూఆరోపణలపై ఎదురు దాడిలో తగ్గిన పదును

## సాంకేతిక అంశాలపై వివరణ కరువు

## ప్రజల్లో పార్టీకి డ్యామేజ్

## విపక్షంలో ఉండగా విలాసవంతమైన ఆస్తులపై చర్చ

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

తెలంగాణలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గులాబీ పార్టీ పై విసిరిన భూ అస్త్రం ప్రకంపనలే సృష్టిస్తోంది. అయితే వెంటనే గులాబీ పార్టీ అగ్ర నేతలు రంగంలోకి దిగారు. ఎదురుదాడి చేశారు. కానీ వారి వాదనల్లో పదును కంటే ఆత్మరక్షణ ఎక్కువగా కనిపిస్తోంది. ఈ విషయంలో సీఎం రేవంత్ రాజకీయంగా సక్సెస్ అయ్యారు.



సాధారణంగా రాజకీయాల్లో ప్రత్యర్థులపై విమర్శలు చేయడం వేరు.. ఏకంగా అసెంబ్లీ రికార్డుల్లో సర్వే నంబర్లు, విస్తీర్ణాల ఆధారంగా లెక్కలు బయట పెట్టడం వేరు. ఈ విషయంలో రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

- మిగతా 2వ పేజీలో

# కాశీలో ఎన్డీఏ వేడుకలు!

## మోడీ 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం సంబరాలు

### వారణాసిలో వైభవంగా సేవా సంకల్ప్ అభియాన్

### చంద్రబాబుతో సహా హాజరైన ఎన్డీఏ అగ్రనేతలు

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని విజయవంతంగా

- మిగతా 2వ పేజీలో

# చేవెళ్ల సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఏసీబీ దాడులు

## రూ.2.50 లక్షల లంచం డిమాండ్ ఆరోపణలు.. రూ.లక్ష తీసుకుంటుండగా ఇద్దరు అధికారులు పట్టుబాటు

3లో

# కోమటిరెడ్డి బ్రదర్స్ రూట్ సపరేట్!

## ఏపీలో జగన్ బలపడాలి


### తెలంగాణలో తమ రాజకీయ ప్రాబల్యం పెరగాలి

### తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ స్టైల్ వేరు. వారు కాంగ్రెస్ పార్టీలోనే పనిచేస్తుంటారు. కానీ కాంగ్రెస్ కోసం మాత్రం కాదు.

- మిగతా 2వ పేజీలో





3లో

# మంత్రివర్గంలోకి మధుయాష్కి గౌడ్!

### గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా ఎంపిక

### అటు తరువాత విస్తరణలో చోటు

### సీఎం రేవంత్ సానుకూలం

### హై కమాండ్ గ్రీన్ సిగ్నల్

# మాజీ మంత్రి అవంతి యూటర్న్!

నేతలు గుడ్ బై చెబుతుండడంతో ప్రత్యామ్నాయంపై సీరియస్ గా దృష్టి పెట్టారు జగన్మోహన్ రెడ్డి. ప్రధానంగా విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గ బాధ్యతలు విషయంలో ప్రత్యేకంగా ఫోకస్ చేశారు. రాష్ట్రంలో కీలక నియోజకవర్గం కావడంతో అక్కడ ఇంచార్జ్ బాధ్యతలు వీలైనంత త్వరగా కొత్త నేతకు అప్పగించాలని భావిస్తున్నారు. ఇక్కడ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పార్టీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఆయన విజయనగరం జిల్లాకు పార్టీ అధ్యక్షుడు కూడా. అయితే విజయనగరం జిల్లా అధ్యక్ష పదవి మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్కు అప్పగించారు. భీమిలి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించేందుకు బలమైన నేత కోసం అన్వేషిస్తున్నారు.

**కీలకమైన నియోజకవర్గం..**

రాష్ట్రంలోనే అత్యంత కీలక నియోజకవర్గం భీమిలి. అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో ఐటీ పరిశ్రమలు పెద్ద ఎత్తున ఆనియోజక వర్గంలోనే ఏర్పాటు అవుతున్నాయి. మరోవైపు చెంతనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉంది. పర్యాటక ప్రాజెక్టుల సైతం పెద్ద ఎత్తున ఏర్పాటు అవుతున్నాయి. పైగా అక్కడ సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇంకోవైపు గ్రేటర్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అక్కడ బలమైన నేతను రంగంలోకి దించాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి.

**అమర్నాథ్ ప్రయత్నాలు..**

భీమిలి నియోజకవర్గం బాధ్యతల కోసం మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన చోడవరం నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్నారు. అక్కడ అయిష్టత గానే ఆయన కొనసాగుతున్నట్లు ప్రచారంలో ఉంది. భీమిలి నియోజకవర్గం అయితే రాజకీయంగా కలిసి వస్తుందన్న ఆశతో గుడివాడ అమర్నాథ్ ఉన్నారు. తన మనసులో ఉన్న మాటను బయట పెట్టారు గుడివాడ. కానీ జగన్మోహన్ రెడ్డి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. మరోవైపు పార్టీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ పేరు ప్రముఖంగా వినిపించింది. ఆయన పేరును ప్రకటిస్తారని కూడా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ నాలుగు రోజులుగా జాప్యం జరుగుతూనే ఉంది.

**కీలక చర్చలు..**

మరోవైపు మాజీమంత్రి, భీమిలి మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు తిరిగి వైసీపీలో చేరుతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఆయన ఇప్పటికే ప్రాతినిధ్యం వహించడంతో.. ఆయన అయితే సరిపోతారని భావించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు టచ్లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లో భీమిలి నుంచి పోటీ చేశారు అవంతి శ్రీనివాస్. అయితే ఫలితాలు వచ్చిన తర్వాత పార్టీకి దూరంగా వెళ్లిపోయారు. జనసేనలో చేరుతారని భావించినా జరగలేదు. అయితే ఇప్పుడు వైసీపీ నేతలు ఆయన కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని.. సఫలం అయితే అవంతి శ్రీనివాస్ తాడేపల్లి పార్టీ కార్యాలయానికి చేరుకునే అవకాశం ఉంది. ఆయన రాకపోతే మాత్రం మాజీమంత్రులు కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజుతో త్రిసభ్య సమన్వయ కమిటీని నియమించే ఆలోచన చేస్తున్నారు.

# న..మో స్తుతి!

ఛాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించిన మోడీ.. చిన్న వయసులోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ లో చేరారు. 1971 నుంచి ఆర్ఎస్ఎస్ కోసం పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభించిన ఆయన 1985లో బిజెపిలో చేరారు.

**అనతి కాలంలోనే ఎదుగుదల..**

అనతి కాలంలోనే భారతీయ జనతా పార్టీలో ఎదిగారు నరేంద్ర మోడీ. 2001లో తొలిసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. 2014 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగారు. 2014 నుంచి ఇప్పటివరకు భారత దేశ ప్రధానిగా కొనసాగుతున్నారు. ఒక సామాన్య నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన మోడీ దేశంలోనే అత్యంత బలమైన నేతగా ఎదగడం చిన్న విషయం కాదు. కేంద్రంలో మూడుసార్లు వరుసగా బిజెపిని అధికారంలోకి తీసుకొచ్చిన మోడీ.. నవభారత నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మరి ఎవరికీ సాధ్యం కానీ ఘనతలను సొంతం చేసుకున్నారు. మోదీ గురువారం నాటికి 76వ ఏట అడుగుపెడుతున్నారు. పాతికేళ్ల పాటు నిర్విరామంగా ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, దేశానికి ప్రధానిగా సేవలందిస్తూ వస్తున్నారు నరేంద్ర మోడీ.

**ఇప్పటికీ నవ యువకుడిగానే..**

ఏడుపదుల వయసులో కూడా నరేంద్ర మోడీ యువకుడిగానే వ్యవహరిస్తున్నారు. రోజుకు 16 నుంచి 18 గంటలపాటు కష్టపడి పనిచేస్తున్నారు. విరామం లేకుండా సుదీర్ఘ సమయం పని చేస్తారు. ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేసినా.. ఈ 12 సంవత్సరాల్లో ఒక్కసారి కూడా అలసిపోయినట్లు కనిపించలేదు. ప్రాథమిక స్థాయి నుంచి ఆరోగ్య క్రమశిక్షణ ఆయన సొంతం. నిత్యం యోగాతో పాటు ధ్యానం చేస్తూనే ఉంటారు. ఎంత బిజీగా ఉన్నా సరే క్రమం తప్పకుండా యోగాతో పాటు ధ్యానం చేయడం ఆయనకు అలవాటైన విద్య. తద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఆయన కాపాడుకుంటూ వస్తున్నారు.

**మంచి వాగ్దాటి..**

ఏ రాజకీయ నాయకుడికైనా రాణింపు అనేది వాగ్దాటిపై ఆధారపడి ఉంటుంది. ప్రధాని నరేంద్ర మోడీ లో ఇవి పుష్కలం. మంచి వక్త కూడా. తన ప్రసంగాల ద్వారా కోట్లాదిమంది ప్రజలను ఎలా చేరువ కావాలో ఆయనకు బాగా తెలుసు. క్లిష్టమైన విషయాలనైనా సరే ఆయన సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పగలరు. మన్ కీ బాత్ ద్వారా ఆయన నిరంతరం కోట్లాదిమందితో అనుసంధానం కావడంతో పాటు ప్రజలతో మమేకం కాగలరు. ప్రతికూల పరిస్థితుల్లోనూ ధైర్యంగా వ్యవహరిస్తుంటారు. అందుకే ఆయన ఈ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం చేయగలిగారు.




**వరల్డ్ లీడర్ గా..**

ప్రధాని నరేంద్ర మోడీ లో జాతీయ భావాలు అధికం. అవే ఆయనను మరింత బలమైన నాయకుడిగా మార్చాయి. భారత ప్రధానిగా అమెరికా, రష్యా తో సహా సుమారు 34 దేశాల అత్యున్నత పౌర పురస్కారాలను అందుకున్న వరల్డ్ లీడర్ గా మోడీకి రికార్డు ఉంది. నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధాని హోదాలో ప్రభుత్వ అధినేతగా దాదాపు 9104 రోజులు పూర్తి చేసుకున్నారు. ప్రధానమంత్రిగా 12 ఏళ్లు, ముఖ్యమంత్రిగా దాదాపు 12 ఏళ్ల ఎనిమిది నెలలు పాటు బాధ్యతలు చేపట్టారు. ఇది సరికొత్త ఒక ట్రాక్ రికార్డ్. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా నిర్విరామంగా కొనసాగుతూ అక్టోబర్ 7 నాటికి ఆయన 25 ఏళ్ల పాలనా మైలురాయిని అందుకోనున్నారు. ప్రధాని మోదీకి ఎక్స్ లో ఏకంగా 107.1 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఇన్స్టాగ్రామ్ లో ఏకంగా 106 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. ప్రపంచంలో ఏ దేశ అధినేతకు ఈ రేంజ్ లో ఫాలోయింగ్ లేదు.

# కాశీలో ఎన్డీఏ వేడుకలు!

పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలో సేవా సంకల్ప్ అభియాన్ అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజులపాటు దేశవ్యాప్తంగా సేవా ఉత్సవాలకు వారణాసి ప్రధాన వేదికగా నిలిచింది. ఈ చారిత్రాత్మక ఘట్టంలో ఏపీ సీఎం చంద్రబాబు భాగస్వామ్యం అయ్యారు. ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులతో వేదిక పంచుకున్నారు.

**ప్రత్యేక పూజలు..**

ఈ వేడుకల్లో భాగంగా ఎన్డీఏ అగ్ర నేతలు కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో దేశాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరుకున్నారు. లలితా ఘాట్ వద్ద గంగా జలాన్ని స్వీకరించి ప్రత్యేక యజ్ఞంలో పాల్గొన్నారు. అనంతరం రుద్రాక్ష ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో మోడీ 25 ఏళ్ల పరిపాలన ప్రస్థానం, అభివృద్ధి సంక్షేమ ఫలాలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ను నేతలు ప్రారంభించారు. అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు, రాజ్ నాథ్ సింగ్, యోగి ఆదిత్యనాథ్ ప్రసంగించారు. మోడీ నాయకత్వంలో భారతదేశం సాధించిన ఆర్థిక, సాంకేతిక, ఆధ్యాత్మిక పురోగతిని, వికసిత్ భారత్ 2047 లక్ష్యసాధనను ప్రశంసించారు.

**ప్రత్యేక ఆకర్షణగా బైక్ యాత్ర..**

సేవా సంకల్ప్ అభియాన్ లో భారీ బైక్ యాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రధాని మోడీ జన్మస్థలమైన గుజరాత్ లోని వాద్ నగర్ ను.. కర్మభూమి అయిన కాశి తో అనుసంధానించి.. కాశీ టు వాద్ నగర్ పవిత్ర మోటార్ బైక్ యాత్ర ప్రారంభం అయింది. పది ప్రధాన నదుల పవిత్ర జలాలతో సాగే ఈ వినూత్న బైక్ ర్యాలీని మిగతా అగ్ర నేతలతో కలిసి సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. దేశవ్యాప్తంగా యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ.. వివిధ రాష్ట్రాల ప్రజలతో నేరుగా మమేకం అయ్యేందుకు ఈ యాత్ర దోహదపడనుంది.

# తెలంగాణ సర్కార్ దూకుడు!

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించడంతో రెవెన్యూ యంత్రాంగం వేగంగా రంగంలోకి దిగింది. కెసిఆర్ ఫామ్ హౌస్ పరిసరాల్లో వివాదంలో ఉన్న సుమారు 385 ఎకరాల భూమిలో ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూములు ఎంత మేర కలిసి ఉన్నాయో 30 రోజుల్లో గా తేల్చాలని అసెంబ్లీ వేదికగా సీఎం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం సిద్దిపేట జిల్లా మార్కుక్ తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సంబంధిత రెవెన్యూ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు.

**జెట్ స్పీడ్ తో ప్రభుత్వం...**

కెసిఆర్ ఫామ్ హౌస్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శరవేగంగా స్పందిస్తోంది. దూకుడును కనబరుస్తోంది. సీఎం ఆదేశాల నేపథ్యంలో ఎటువంటి జాప్యం లేకుండా రెవెన్యూ ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ రెవెన్యూ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ పరిధిలోని సర్వే నెంబర్లు, పాత పహానీలు, భూముల రిజిస్ట్రేషన్ దస్తావేజులు, ప్రభుత్వ సీలింగ్ లేదా అసైన్డ్ భూముల రికార్డులను అధికారులు సమగ్రంగా బేరిజు వేశారు. వివాదాస్పద భూములపై క్షేత్రస్థాయిలో డిజిటల్ సర్వేలు చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను రెవెన్యూ బృందాలు సిద్ధం చేస్తున్నాయి.

**ముందుగా నోటీసులు ఇచ్చి..**

మరోవైపు కెసిఆర్ తో పాటు సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. రికార్డుల ప్రాథమిక పరిశీలన పూర్తయిన వెంటనే, సర్వే నిర్వహణకు ముందు చట్టబద్ధంగా నోటీసులు జారీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భూ సర్వే చట్టం ప్రకారం నోటీసులు అందజేసి.. వారి సమక్షంలోనే సర్వేయర్లతో కలిసి సరిహద్దులను కొలవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. నోటీసుల వ్యవహారంపై లీగల్ అంశాలను పరిశీలిస్తున్న యంత్రాంగం.. ఒకటి రెండు రోజుల్లోనే నేరుగా కెసిఆర్ కు నోటీసులు అందజేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. మొత్తానికి అయితే రాబోయే రోజుల్లో తెలంగాణలో సరికొత్త రాజకీయ ప్రకంపనలు రేగే ఛాన్స్ కనిపిస్తోంది.

# బిఆర్ఎస్ ఆత్మరక్షణ!

సరైన కౌంటర్ లేక.. ప్రభుత్వం నుంచి వచ్చిన ఈ అస్త్రాన్ని ఢీకొట్టే క్రమంలో సరైన కౌంటర్ ఇవ్వలేకపోయింది గులాబీ పార్టీ. ఇప్పుడు సరికొత్తగా తమది సంపన్నుల కుటుంబం అంటూ కేటీఆర్ కొత్త పల్లవి అందుకున్నారు. ఈ భూములన్నీ నిజమే. మేం దాచి పెట్టిందేమీ లేదు. ఎన్నికల అఫిడవిట్లలో స్వయంగా పొందుపరిచినవే అని చెప్పడం.. తమ కుటుంబాలకు తరతరాలుగా వస్తున్న వేల ఎకరాల వారసత్వ భూములు ఉన్నాయని.. తమది జమీందారీ నేపథ్యమని సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ప్రజల్లోకి మాత్రం వెళ్తున్న సంకేతాలు వేరు. పూర్తిస్థాయి అనుకూలంగా లేవు. అధికారం కోల్పోయిన తర్వాత నాయకుల విలాసవంతమైన ఆస్తుల గురించి చర్చ జరుగుతుండడం గులాబీ పార్టీకి డామేజ్ కలిగించే విషయం. అఫిడవిట్లలో ఉన్నంత మాత్రాన ప్రజల్లో ఏర్పడే సహజమైన భావోద్వేగం, అనుమానాలను పూర్తిగా కొట్టిపారేయలేరు.

**పసలేని డిమాండ్లు.:** ఇప్పుడు గులాబీ పార్టీ రాజకీయ ఎదురుదాడి చేస్తోంది. గోడలకు సున్నాలు, రంగులు వేసుకునే రేవంత్ కుటుంబానికి ఇన్ని వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి అంటూ రివర్స్ అటాక్ చేస్తోంది. సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్ చేస్తోంది. సాధారణంగా సిట్టింగ్ జడ్జి విచారణ డిమాండ్ అనేది సమస్యను పక్కదారి పట్టించే.. తప్పించుకునే పాతకాలపు ఎత్తుగడగా ప్రజలు భావిస్తారు. సాధారణ న్యాయస్థానాలు రాజకీయ పరస్పర ఆరోపణలపై సిటింగ్ జడ్జిలను విచారణ అధికారులుగా కేటాయించవన్న ప్రాథమిక నిబంధన అందరికీ తెలిసిందే. అందుకే ఇలాంటి డిమాండ్లు కేవలం కాలయాపనకే తప్ప.. రేవంత్ ప్రస్తావించిన సాంకేతిక అంశాలను సూటిగా సమాధానాలు కాలేవు.

**సాంకేతిక ఆరోపణలపై..:** గులాబీ పార్టీ అగ్రనేతల భూములకు సంబంధించి చట్టబద్ధంగా కొన్నామని ఆ పార్టీ ఒప్పుకుంటుంది. అయితే ఆ భూములు ఎవరి హయాంలో.. ఏ ధరలకు.. ఎలాంటి నిబంధనల వెసులుబాటుతో కొన్నారు? అనే సాంకేతిక ఆరోపణలకు సంబంధించి తిప్పి కొట్టలేకపోతోంది గులాబీ పార్టీ. పారదర్శకమైన టైం లైన్ తో వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఎలా కొన్నారు? నిధుల మూలాలు ఏమిటి? అనే నిర్దిష్టమైన సందేహాలను నివృత్తి చేయకుండా.. కేవలం వ్యక్తిగత దూషణలు, గత చరిత్రను తిరగేయడం భారత రాష్ట్ర సమితి వాదనను ప్రజల్లో బలహీన పరుస్తోంది. భూముల వివాదంలో కేవలం వారసత్వ భూములు అని చెప్పడం.. మేం అఫిడవిట్లలో చూపించాం అనే రొటీన్ ప్రకటనలతో గులాబీ పార్టీ ఈ సంక్షోభాన్ని దాటడం అంత సులువు కాదు. ఒకవైపు లీగల్ గా చిక్కులు.. మరోవైపు ప్రజల్లో పొలిటికల్ డ్యామేజ్ ఎదుర్కోక తప్పదు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ రూట్ సపరేట్!

తమ అస్తిత్వాన్ని, రాజకీయ ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఎంతగానో పరితపిస్తుంటారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాబినెట్లో కొనసాగుతున్నారు. అదే క్యాబినెట్ లోకి తనను తీసుకోవాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజకీయం చేస్తున్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మంత్రులు పదవులు కోరుకోవడాన్ని ఇతర నేతలు సహించుకోలేకపోతున్నారు. కానీ కోమటిరెడ్డి బ్రదర్స్ మాత్రం దీనిని సమర్థించుకుంటున్నారు. తప్పేంటి అని ప్రశ్నించే పరిస్థితికి వచ్చారు.

**ప్రత్యర్థులకు అస్త్రం...**

కోమటిరెడ్డి బ్రదర్స్ భిన్న వైఖరితో వ్యవహరిస్తుంటారు. ఉన్నది అధికార కాంగ్రెస్ పార్టీలో. కానీ ప్రత్యర్థులకు లాభం చేకూర్చేలా మాట్లాడుతుంటారు. తాజాగా కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పదేళ్లు పాలించిన కేసీఆర్ జగన్మోహన్ రెడ్డితో కుమ్మక్కై తెలంగాణకు దారుణంగా మోసం చేశారని వచ్చారు. తెలంగాణకు రావాల్సిన జలాలను.. జగన్మోహన్ రెడ్డి తనుకు పోయారు అంటూ ఆయనకు క్రెడిట్ ఇచ్చే ప్రయత్నం చేశారు. కృష్ణా జలాలను రాయలసీమకు జగన్ తీసుకెళ్లారు అంటూ తాజాగా వ్యాఖ్యానించారు. తద్వారా జగన్మోహన్ రెడ్డికి పొలిటికల్ మైలేజ్ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇటీవల వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవంతో రాయలసీమ జిల్లాల్లో కూటమి పట్ల సానుకూలత ఉంది. ఈ పరిస్థితుల్లో కెసిఆర్ నిర్లక్ష్య వైఖరి కారణంగా జగన్ కృష్ణా జలాలను తరలించకు పోయారు అనేది మంత్రి కోమటిరెడ్డి వాదన.

**రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పుకొని..**

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురించి చెప్పనవసరం లేదు. మంత్రి పదవి రాకపోయిన ప్రతిసారి వైయస్ రాజశేఖర్ రెడ్డి ని గుర్తు చేస్తుంటారు. తామంతా వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసులమని చెబుతుంటారు. వీరంతా పాత కాంగ్రెస్ నాయకులు. తెలుగుదేశం నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి విషయంలో వీరికి భిన్నాభిప్రాయం ఉంది. రేవంత్ చంద్రబాబు మనిషి అనేది వీరి వాదన. కానీ కెసిఆర్ తో స్నేహం చేసే జగన్మోహన్ రెడ్డి మాత్రం తమ వాడిగా భావిస్తారు. ముఖ్యంగా కోమటిరెడ్డి బ్రదర్స్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులు. ఆయన కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తూనే ఉంటారు. మొన్న మంత్రి పదవి రాలేదన్న ఆవేదనతో ఓ 20 మంది ఎమ్మెల్యేలను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోగు చేశారు అనేది ఒక విమర్శ. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే.. వీరు జగన్మోహన్ రెడ్డి శ్రేయోభిలాషులు అనేది ఇట్టే అర్థం అయిపోతుంది.

# ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మరో గుడ్ న్యూస్

**గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మరో అవకాశం**

**హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ విపి గౌతమ్ వెల్లడి**

హైదరాబాద్: తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోఅల్పదాయ వర్గాల కోసం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ సొంతింటి పథకానికి సంబంధించి 20-07-2026 తేదీన జారీ చేసిన డిమాండ్ నోటిఫికేషన్ ద్వారా 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మరో అవకాశం కల్పించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ మరియు హౌసింగ్ కమిషనర్ వి.పి. గౌతమ్, ఐఏఎస్ తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాల్లో ఏదైనా ఒక నియోజకవర్గం కింద దరఖాస్తు చేసుకొని, ప్రస్తుతం కింది నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నివసిస్తున్న అభ్యర్థులు తమ పాత దరఖాస్తును ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గానికి బదిలీ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు 1. ఎల్బీ నగర్, 2. గోషామహల్, 3. ముషీరాబాద్, 4. చాంద్రాయణగుట్ట అర్హులైన అభ్యర్థులు తమ పాత దరఖాస్తు వివరాలతో తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్సైట్లోని కింది లింక్ ద్వారా 20-09-2026లోగా దరఖాస్తు బదిలీ కోసం అభ్యర్థించాలని శ్రీ వి.పి. గౌతమ్ సూచించారు. అభ్యర్థి ప్రస్తుతం నివసిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గానికి మాత్రమే దరఖాస్తు బదిలీ చేయబడుతుందని, ఈ బదిలీ నివాస ధ్రువీకరణతో పాటు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించిన అన్ని అర్హతలు, నిబంధనల పరిశీలనకు లోబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం అభ్యర్థులు కొత్తగా లేదా ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించరాదన్నారు. దరఖాస్తు బదిలీ చేయడం వల్ల ఇంటి కేటాయింపుపై ఎలాంటి హక్కు ఏర్పడదని, దరఖాస్తుల పరిశీలన, అర్హత నిర్ధారణ మరియు నిర్దేశించిన కేటాయింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే అర్హులైన వారికి ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.

# రేవంత్ రెడ్డి భూముల అస్త్రం!

(మొదటి పేజీ తరువాయి)

**పెద్ద అలజడి..:** శాసనసభ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ దాడి అలజడి రేపింది. కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా రాజకీయ, చట్టపురమైన ప్రణాళికతో ముందడుగు వేసినట్లు కనిపిస్తోంది. ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చాక భూ క్రమబద్దీకరణ విధానాలు, రికార్డుల సవరణల పేరుతో గత ప్రభుత్వ పెద్దలు లబ్ధి పొందాలని ఆరోపణలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశం. అదే సమయంలో రాష్ట్రంలో కోటి ఎకరాలు 22ఏ నిషేధిత జాబితాలో ఉందన్న ప్రతిపక్షాల వ్యాఖ్యలను సీఎం ఖండించారు. అడవులు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ స్థలాలు కలిపి మొత్తం కోటి ఎకరాలు శాశ్వత నిషేధిత క్యాటగిరీలో ఉంటాయని.. పౌరుల మధ్య వివాదంలో ఉన్న ప్రైవేటు భూమి కేవలం మూడు లక్షల ఎకరాలు మాత్రమేనని సీఎం



స్పష్టతనిచ్చారు.

**పొలిటికల్ డ్యామేజ్ తప్పదా?**

మరోవైపు సీఎం చేసిన ఆరోపణలతో పొలిటికల్ డ్యామేజ్ తప్పదని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తమ పరిపాలన లోపాలను, 22 ఏ డిజిటలైజేషన్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపిస్తోంది. అయితే కేసీఆర్ ఫామ్ హౌస్ పై వ్యూహాత్మక దాడి కాంగ్రెస్ పార్టీకి సామాజికంగా కలిసివచ్చే అంశం. అసైన్డ్ భూముల రక్షణ, దళిత హక్కుల అంశాన్ని ఎత్తుకోవడం ద్వారా బిఆర్ఎస్ కు డిఫెన్స్ వాతావరణాన్ని సృష్టించవచ్చని అధికారపక్షం ఆశిస్తోంది. అంతిమంగా చూస్తే 22 ఏ వివాదం కాస్త తెలంగాణలో వ్యక్తిగత ఆస్తులు, భూముల విచారణ రణ రంగానికి దారితీసింది. 30 రోజుల్లో సిద్దిపేట రెవెన్యూ అధికారులు ఇచ్చే విచారణ నివేదిక.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మలుపులు తిప్పుతుందో.. ఈ విచారణ ఎంతవరకు చట్టబద్ధంగా ముందుకు సాగుతుందో వేచి చూడాల్సిన అవసరం ఉంది.



## సింగూర్ కెనాల్, పెద్దరెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి

**రైతులకు సాగునీరు.. ప్రజలకు తాగునీరు అందేలా ముందస్తు చర్యలు**

**వసతిగృహాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి: మంత్రి దామోదర్**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17:** జిల్లాలో సాగునీరు, తాగునీటి లభ్యత, నీటిపారుదల పనులు, సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనపై మంత్రి దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులు, డ్యామ్‌ల భద్రత, తనిఖీ నివేదికలు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ నివేదికలపై సమీక్షించారు. సింగూర్ కెనాల్, పెద్దరెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పంటలు సాగు చేసిన రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా, ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో తాగునీటి అవసరాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించి, ప్రస్తుతం ఉన్న నీటి నిల్వల వివరాలను ప్రతి వారం నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. డ్యామ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి భద్రతకు సంబంధించిన సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు. నీటిపారుదల పనులకు ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యుత్ కొరత తలెత్తకుండా శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అందోల్ నియోజకవర్గంలో పోస్ట్‌మెట్రిక్ కళాశాల బాలికల వసతిగృహం ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, అదనపు సౌకర్యాల అవసరం, వసతిగృహాల పరిస్థితులపై నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు విద్యావతి, జైభీమ్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల విస్తరణకు ప్రభుత్వం పెద్దపీట

**ఈ ఏడాది అదనంగా 2 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు లక్ష్యం**

**ఆయిల్‌పామ్‌కు ఎకరానికి రూ.46,250 వరకు ప్రోత్సాహకాలు**

**ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.24,025 ధర**

**ఉద్యాన రంగ అభివృద్ధికి రూ.1,000 కోట్లతో కార్యాచరణ**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి**

హైదరాబాద్: రాష్ట్రంలో వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంటల వైవిధ్యీకరణలో భాగంగా ఉద్యాన పంటల సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం శాసనసభలో ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో వివిధ పథకాల కింద అదనంగా 2 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని మంత్రి తెలిపారు. పండ్లు, కూరగాయలు, ఆయిల్‌పామ్ తదితర పంటల వైపు రైతులను మళ్లించేందుకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉద్యాన పంటల సాగు విస్తరణకు అవసరమైన మొక్కలు, ఎరువులు, మల్చింగ్, షేడ్‌నెట్, ఫామ్‌పాండ్లు, శీతల గిడ్డంగులు, శాశ్వత పందిళ్లు, బిందు, తుంపర సేద్యం వంటి సదుపాయాలను నిబంధనల ప్రకారం 40 శాతం నుంచి 90 శాతం వరకు రాయితీపై అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. 2026--27లో మొక్కలు, మల్చింగ్, షేడ్‌నెట్, కోత అనంతర నిర్వహణ సదుపాయాలు, శీతల గిడ్డంగులు, ఉద్యాన యాంత్రీకరణ, శాశ్వత పందిళ్ల కోసం రూ.150 కోట్లు, బిందు, తుంపర సేద్యం కోసం రూ.243 కోట్లు, ఆయిల్‌పామ్ అభివృద్ధికి రూ.261 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 88,282 మంది రైతులు 3.20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని మంత్రి తెలిపారు. చీవీజూూ-చూూ పథకం కింద 2021--22 నుంచి ఇప్పటివరకు 2.74 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టి తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. 2023 డిసెంబర్ నుంచి 1.37 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగును విస్తరించామని చెప్పారు.

## మంత్రివర్గంలోకి మధుయాష్కి గౌడ్!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ ఎమ్మెల్సీగా ఎన్నిక కానున్నారా? గవర్నర్ కోటా కింద ఆయనను ఎమ్మెల్సీగా పదవి ఇవ్వనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. నవంబర్లో గవర్నర్ కోటా కింద మూడు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ కానున్నాయి. దీంతో కాంగ్రెస్ హై కమాండ్ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పడింది. సీఎం రేవంత్ ఇప్పుడు అదే పనిలో ఉన్నారు. అందులో భాగంగా మధుయాష్కీ గౌడ్ ఎంపిక ఖాయమన్న ప్రచారం నడుస్తోంది. కొద్ది రోజుల కిందట ఆయన ఏఐసీసీ స్థాయిలో కాంగ్రెస్ ప్రొఫెషనల్ చైర్మన్ గా నియమితులయ్యారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా చేసి ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

**సీనియర్ మోస్ట్ లీడర్..**

కాంగ్రెస్ పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్ గా ఉన్నారు మధు యాష్కీ గౌడ్. విదేశాల్లో న్యాయవాద వృత్తిని చేపట్టిన మధు గౌడ్ 2004లో కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. పార్లమెంట్లో అడుగుపెట్టారు. మంచి వాగ్దాటితోపాటు సామాజిక స్పృహ ఉన్న మధు యాష్కి గౌడ్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ కు దగ్గరయ్యారు. 2009లో సైతం రెండోసారి నిజామాబాద్ నుంచి పోటీ చేసి గెలిచారు. 2014లో మాత్రం టిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల కవిత చేతిలో ఓడిపోయారు. 2019లో సైతం పోటీ చేసి మూడో స్థానంలో నిలిచిపోయారు. 2024 ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు.

**అధిష్టానం వద్ద పట్టు..**

ఏఐసీసీ స్థాయిలో మధుయాష్కి గౌడ్ కు మంచి పట్టు ఉంది. కాంగ్రెస్ అగ్ర నేతలతో ఆయనకు మంచి పరిచయాలు ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డికి కూడా అత్యంత సన్నిహితంగా ఉంటారు. ఇటీవల జరిగిన ఓ సభలో మధుయాష్కీ గౌడ్ గురించి గొప్పగా చెప్పారు.. ప్రశంసలతో ముంచేత్తారు సీఎం రేవంత్. బీసీల కోటా కింద ఎమ్మెల్సీగా ఆయనను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఆరు సంవత్సరాల పాటు ఉంటుంది. ఆ కోటాలో ఎంపిక చేసి.. ఆయనను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారన్న ప్రచారం ఉంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## చేవెళ్ల సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఏసీబీ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్ చేవెళ్ల, సెప్టెంబర్ 17:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం ఆకస్మిక సోదాలు నిర్వహించారు. రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి నుంచి రూ.2.50 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ దాడులు చేపట్టినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం.. చేవెళ్ల సబ్ ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్టీఓ అధికారి ఎం. లక్ష్మణ్, అసిస్టెంట్ ఎస్టీఓ అధికారి కె. అనురాధలు ఓ రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శికి రిటైర్మెంట్ అయిన డబ్బులు మొత్తం 30 లక్షల వరకు రావాల్సి ఉండగా అందుకుగాను అతని నుంచి లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ఫిర్యాదు నమోదు చేసి



దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు ఆధారంగా గురువారం చేవెళ్ల సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించారు. బాధితుడి నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటుండగా సంబంధిత అధికారులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఎస్టీఓ అధికారి ఎం. లక్ష్మణ్ రూ.50 వేలు, అసిస్టెంట్ ఎస్టీఓ అధికారి కె. అనురాధ రూ.50 వేలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే అనురాధ తన వ్యక్తిగతంగా నియమించుకున్న జంగయ్య అలియాస్ చిన్న అనే వ్యక్తి ద్వారా రూ.50 వేలు తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ వెల్లడించారు. పట్టుబడిన ఎస్టీఓ అధికారి లక్ష్మణ్, అసిస్టెంట్ ఎస్టీఓ అధికారి అనురాధతో పాటు మధ్యవర్తిగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జంగయ్యను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని చేవెళ్ల ఏసీపీ కార్యాలయానికి తరలించి విచారణ చేపట్టినట్లు సమాచారం. అధికారుల నివాసాల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు. బాధితుడి పేరు, వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుతున్నామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మీడియాకు తెలిపారు.

## పెబ్బేరు సంస్కార్ ఇంటర్నేషనల్ స్కూల్ పేర్లతో మోసాలు

**సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్తో పేరుతో విద్యార్థులను జైనింగ్**

**ఒకే స్కూల్ పై ఇన్ని పేర్లు అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

**విద్యార్థుల ఫిర్యాదుతో ఎంఈఓ జయరాములు అకస్మిక తనిఖీ**

**పాఠశాల నిర్వహణపై ఎబీవీపీ ఫిర్యాదు**



**వనపర్తి సెప్టెంబర్ 17 క్రైమ్ మిర్రర్:** గణపతి ఉత్సవాల సందర్భంగా కండువా ధరించి పాఠశాలకు వచ్చిన ఓ విద్యార్థి కండువా తొలగించాలని పాఠశాల సిబ్బంది సూచించినట్లు, ఈ క్రమంలో విద్యార్థి చెంపపై కొట్టినట్లు తెలిపారు. విద్యార్థి తెలిపిన ఘటనపై వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్. సంస్కార్. ఇంటర్నేషనల్ స్కూల్ అని పేరుతో పాఠశాలలో వివాదం నెలకొంది. విద్యార్థి తెలిపిన సమాచారం మేరకు



విషయం తెలుసుకున్న ఎ.బీ.వీ.పీ నాయకులు పాఠశాలకు వెళ్లి యాజమాన్యాన్ని వివరణ కోరారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య మాటామాటా జరిగినట్లు ఎబీవీపీ నాయకులు తెలిపారు. యాజమాన్య ప్రతినిధి మురళీరెడ్డి మాట్లాడిన తీరుపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యార్థుల విషయంలో పాఠశాల యాజమాన్యం సంయమనంతో వ్యవహరించాలని, ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఎబీవీపీ నాయకులు కోరారు. ఇదే సమయంలో పాఠశాల నిర్వహణ, పేర్లు, అనుమతులకు సంబంధించి కొన్ని సందేహాలు ఉన్నాయని సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్, సంస్కార్ ఇంటర్నేషనల్ స్కూల్ అనే పేర్లతో తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి జాయిన్ చేయించుకున్నారని, ఇప్పుడు వేరే పేరుతో నడిపిస్తున్నారని ఎబీవీపీ నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 'సంస్కార్' పేరుతో నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్న పాఠశాల కార్యకలాపాలు 'బ్లూమింగ్ బర్డ్స్' పేరుతో ఉన్న ప్రాంగణంలో కొనసాగుతున్నట్లు మీడియాకు తెలిపారు. పాఠశాల ఏ పేరుతో, ఏ అనుమతుల ఆధారంగా నిర్వహించబడుతోందనే అంశంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. పాఠశాల అనుమతులు, రిజిస్ట్రేషన్ తదితర వివరాలను పరిశీలించాలని ఎంఈఓ జయరాములుకు ఫిర్యాదు. చేసినట్లు ఎబీవీపీ నాయకులు తెలిపారు. విద్యార్థిపై జరిగినట్లు చెబుతున్న ఘటన, పాఠశాల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అధికారులు విచారణ చేపట్టాల్సి ఉంది. పాఠశాల అనుమతులు, విద్యార్థుల భద్రతకు సంబంధించిన నిబంధనలు పాటిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎబీవీపీ నాయకులు కోరారు. ఎం ఓ జయరాములు. అకస్మికంగా ప్రైవేటు స్కూల్ ను తనిఖీ చేశారు. విద్యార్థి పై జరిగే సమస్యను స్కూల్ పర్మిషన్ గురించి వెంటనే విచారణ చేసి చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

క్రైమ్ మిర్రర్ Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 శుక్రవారం 18-9-2026

# పొద్దుటూరు ప్రజాపాలనలో పాల్గొన్న శంకర్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి

### ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం




క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండలం, పొద్దుటూరు: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పొద్దుటూరు గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నరసింహ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య అతిథిగా బొల్లారం వెంకట్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ఏ. నరేందర్ రెడ్డి, శ్వేత, మై మాధవ్, బి. సింహం రాజు, కే. రమాదేవి, కే. తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కే. శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బి. వెంకట రెడ్డి, గ్రామ పెద్దలు కే. జంగారెడ్డి, బి. సాయిలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు అశోక్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, యువజన సంఘాల సభ్యులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శంకర్‌పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి ప్రజాపాలన దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను మరింత అభివృద్ధి చేసేందుకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులతో కలిసి ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



## ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా రక్తదానం

క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా : భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 55 వ డివిజన్ ఇంచార్జి మరియు బీజేపీ జిల్లా ఐటీ ఇన్చార్జ్ బోయనపల్లి సురేష్ రక్తదానం చేశారు.ప్రధాని జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించాలనే ఉద్దేశంతో రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసినట్లు బోయనపల్లి సురేష్ తెలిపారు."రక్తదానం అనేది ఒకరి ప్రాణాన్ని కాపాడే గొప్ప మానవతా సేవ. అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో ఉండేందుకు ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి" అని ఆయన పేర్కొన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రజలు ముందుకు రావడం ద్వారా సమాజానికి ఉపయోగకరమైన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించవచ్చని తెలిపారు. గతంలో కూడా ప్రధానమంత్రి తన జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు అంకితం చేసిన వారిని అభినందించినట్లు ప్రధాని కార్యాలయం పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ, ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా మరియు మండల స్థాయి నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పొద్దుటూరు గ్రామపంచాయతీలో జాతీయ జెండా ఆవిష్కరణ

శంకర్పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి



క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి శంకర్‌పల్లి మండలం, పొద్దుటూరు: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పొద్దుటూరు గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ శ్రీమతి బండ లక్ష్మీ నరసింహ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ఏ. నరేందర్ రెడ్డి, శ్వేత, మై మాధవ్, బి. సింహం రాజు, కే. రమాదేవి, కే. తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.అలాగే మాజీ సర్పంచ్ కే. శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బి. వెంకట రెడ్డి, గ్రామ పెద్దలు కే. జంగారెడ్డి, బి. సాయిలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు అశోక్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, యువజన సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శంకర్‌పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి ప్రజాపాలన దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.పొద్దుటూరు గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. గ్రామ ప్రజల సహకారంతో పొద్దుటూరును మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని అన్నారు.జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులతో కలిసి ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఆపదలో పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ

రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఇస్తాయిపల్లి గ్రామానికి చెందిన రాసులపల్లి సృప్తకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.25 వేల చెక్కును గురువారం కల్వకుర్తిలో ఆమె కుటుంబ సభ్యుడు ముత్యాల నరేష్‌కు గోలి శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు కొంతమేర భరోసా కల్పిస్తోందన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, కౌన్సిలర్ రామ్‌నాయక్, మాజీ కౌన్సిలర్లు బోజిరెడ్డి, సురేష్, నాయకులు మాధవరెడ్డి, కరోనా ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం : ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

### ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

### ప్రజల విశ్వాసం పెంచేలా విధులు నిర్వహించాలి: ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

### ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

### ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎస్పీ సందేశం



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో గురువారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు జిల్లా ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థాన నిజాం పాలనలో కొనసాగిందని గుర్తు చేశారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసే ప్రక్రియలో భాగంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకున్నారు. ప్రజాస్వామ్య పాలనకు ఈ చారిత్రక సందర్భం ఎంతో ప్రాధాన్యత కలిగిందని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

**ప్రజలతో స్నేహపూర్వకంగా.. నేరాలపై కఠినంగా**

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీసులపై మరింత విశ్వాసం పెంపొందేలా పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానంతో విధులు నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ సంపత్ రావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే కేంద్రంగా..పారదర్శక పాలన..!!

### ప్రజాపాలన దినోత్సవంలో తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య

### తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: చారిత్రాత్మక సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని భూపాలపల్లి పట్టణంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించాలనే సంకల్పంతో ఈ వేడుకలను నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ పి. లక్ష్మీ రాజయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించడమే ఈ వేడుకల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. తెలంగాణ హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రభుత్వ యంత్రాంగంలోని ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ అంజలిరెడ్డి, గిర్దావర్ రామస్వామి, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ పాలన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే: సుర్వి రాజు గౌడ్

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల బీజేపీ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకున్నారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కాలేదని తెలిపారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. నాటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో నిర్వహించిన ఆపరేషన్ పోలో ద్వారా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని, ఈ చారిత్రక ఘట్టాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించక పోవడం, ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యమని సుర్వి రాజు గౌడ్ విమర్శించారు. తెలంగాణ ప్రజల విమోచన చరిత్రను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమగ్రతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

**ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు**

అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా మండల బీజేపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సుర్వి రాజు గౌడ్ కేక్ కట్ చేసి ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ సేవల విస్తరణ, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, స్వదేశీ తయారీ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠ పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత లభించిందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధాని అందిస్తున్న నాయకత్వాన్ని గుర్తు చేసుకున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ కి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మరెన్నో సంవత్సరాలు దేశానికి సేవలందించాలని సుర్వి రాజు గౌడ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వంగరి రఘు, జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి, విమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్, నాయకులు భూసా శ్రీను, గూడూరు ఇంద్రసేనారెడ్డి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, కట్కూరి భాస్కర్ గౌడ్, ఆత్కూరి రాములు, కోడూరు వీరప్ప, మర్రి నరసింహ, గొల్లూరి యాదగిరి, సాగర్, వీరమల్ల జంగయ్య గౌడ్, సుర్వి లింగస్వామి గౌడ్, అంతటి సురేష్ గౌడ్, నెల్లికంటి శ్రీశైలం, గుండెల్లి బాలరాజు, సుర్వి సురేష్ గౌడ్, కోగోరి శ్రవణ్, అంతటి శ్రీనివాస్ గౌడ్, అచ్చిని రవి, వెంకటేష్ యాదవ్, సికిలమెట్ల వెంకటేష్, సుర్వి శివ సాయి గౌడ్ తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 విలీనం కాదు.. విమోచనం కాదు.. విద్రోహమే

### పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి కె. శ్రీకాంత్

### తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తాం




సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17: సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో విలీనం లేదా విమోచన దినం కాదని, అది విద్రోహానికి ప్రతీకగా నిలిచిన రోజని పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి కె. శ్రీకాంత్ అన్నారు. స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. నిజాం పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు విప్లవకారులు, ప్రజలు ఐక్యంగా పోరాడారని తెలిపారు. భూమి, హక్కుల కోసం సాగిన తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించరాదన్నారు. ఈ పోరాటంలో పేద ప్రజలు భూములను స్వాధీనం చేసుకుని, వేలాది గ్రామాల్లో గ్రామ స్వపరిపాలనలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆపరేషన్ పోలో అనంతరం జరిగిన పరిణామాలపై చారిత్రక చర్చ అవసరమన్నారు. నేటి విద్యార్థులు కూడా సామాజిక, విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంతో పాటు విద్యార్థులకు హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, సరిపడా ఉపాధ్యాయులు, పారిశుధ్య సిబ్బంది, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని శ్రీకాంత్ హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు ఐశ్వర్య, వీరమణి, ప్రవీణ, శ్రీలేఖ, సాయి ప్రియ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన..యరుగండ్లపల్లిలో జాతీయ పతాకావిష్కరణ



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని, మర్రిగూడ మండలం యరుగండ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన అంటే ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారం కోసం సంబంధిత ప్రభుత్వ శాఖలను ప్రశ్నించి, సరిపడ నిధులు, అభివృద్ధి పనులు సాధించడమని సర్పంచ్ వల్లంల అన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన పనుల కోసం అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు విడుదల చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. తాము ఏ రాజకీయ పార్టీకి చెందిన వారమైనా, గ్రామ ప్రజల ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని సంతోష్ యాదవ్ పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి గ్రామానికి రావాల్సిన నిధులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల విషయంలో అవసరమైన చోట ప్రశ్నిస్తామని, ప్రజల తరపున అధికారులను కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. యరుగండ్లపల్లిని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని సన్నిధిలో అన్నదాన మహోత్సవం..!!

**పవన్ శర్మ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ**

**భక్తికి అన్నదానం తోడైతే సేవకు సార్థకత : పవన్ శర్మ**

**పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు, స్థానికులు**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి సన్నిధిలో భక్తి భావంతో పాటు సేవా స్ఫూర్తిని చాటుతూ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని పెంటి వాడ వినాయకుని వద్ద మహాదేవపూర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో ఏకదంతా కమిటీ సమక్షంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం నుంచే వినాయకుని సన్నిధిలో ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు కొనసాగగా, అనంతరం భక్తులకు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్న అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదాన కార్యక్రమంలో భాగంగా భక్తులకు రుచికరమైన భోజనాన్ని వడ్డించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు, యువతతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది.

**సేవే పరమార్థం.. పవన్ శర్మ..**

ఈ సందర్భంగా మాదుగుల పవన్ శర్మ మాట్లాడుతూ.. వినాయకుని ఆశీస్సులతో భక్తులకు అన్నదానం చేసే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్నదానం అనేది గొప్ప సేవా కార్యక్రమమని, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం ద్వారా ఎంతో ఆత్మసంతృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కూడా నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని చెప్పారు.



# సంస్థాన్ లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మాట్లాడుతూ.. తెలంగాణ విమోచన దినోత్సవానికి చారిత్రక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. తెలంగాణ స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, బల్గూరి శివ పట్నం బాలకృష్ణ, నేనావాత్ రఘునాయక్, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, మహమ్మద్ అలీమా యూసుఫ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు పాల అంజయ్య, ఉప్పల రాజయ్య, కారోబార్ పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, రిపోర్టర్లు సంగిశెట్టి ధనంజి, సింగం కృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది ముత్యాల చంద్రకాంత్, వడ్డేపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలోనే గిరిజన తండాల అభివృద్ధి

**తండాలకు గ్రామపంచాయతీ హోదా కల్పించి స్వయం పాలనకు బాటలు వేశారు..**

**ఆమనగల్లు సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే గిరిజన తండాలు, గూడాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని ఆమనగల్లు సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. గురువారం ఆమనగల్లు మండలంలోని రామ్‌నుంతల గ్రామపంచాయతీ పరిధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ వడ్త్యావత్ శ్రీను నాయక్‌తో కలిసి గంప వెంకటేష్ గుప్తా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. గతంలో కనీస మౌలిక వసతులకు నోచుకోని అనేక తండాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించడంతో ఆయా తండాల రూపురేఖలు మారిపోయాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు గిరిజన తండాలను ప్రధాన గ్రామాలతో అనుసంధానం చేసేలా మౌలిక వసతులను అభివృద్ధి చేశామని తెలిపారు. ముఖ్యంగా 500 జనాభా కలిగిన గిరిజన తండాలు, గూడాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని గంప వెంకటేష్ గుప్తా అన్నారు. తండాలకు గ్రామపంచాయతీ హోదా కల్పించడం ద్వారా గిరిజనులకు స్థానికంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం లభించిందని, తద్వారా స్వయం పాలనతో పాటు రాజకీయ ప్రాతినిధ్యం కూడా పెరిగిందని పేర్కొన్నారు. 2022లో తెలంగాణ ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం కూడా అధికారిక రికార్డుల్లో ఉంది. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు. తండాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతులు వంటి మౌలిక సదుపాయాలను కల్పించడంతో ప్రజలకు గతంలో ఉన్న ఇబ్బందులు కొంతవరకు తొలగిపోయాయని అన్నారు. అదేవిధంగా గిరిజనులకు రిజర్వేషన్ల విషయంలో గత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని గంప వెంకటేష్ గుప్తా పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి, దానిని అమలు చేయడంలో కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ నాయకులు ఇటీవల కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసినట్లు వార్తా నివేదికలు పేర్కొన్నాయి. గిరిజన తండాల అభివృద్ధికి గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, తండాల స్వయం పాలన, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్త్యావత్ శ్రీను నాయక్, ఉపసర్పంచ్ రాజేశ్వరి మోహన్, వార్డు సభ్యులు పాత్లావత్ ధనరాజ్, శంకర్ నాయక్, కృష్ణ నాయక్, బీఆర్ఎస్ అధ్యక్షుడు గడియ శేఖర్, బీఆర్ఎస్ నాయకులు రూప్‌సింగ్ నాయక్, కృష్ణ నాయక్, నరేందర్ నాయక్, రాజేందర్, శాంతిలాల్, హమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్‌ను ప్రధాని చేయాలంటూ పాదయాత్ర

**సంగారెడ్డిలో వెంకటేశ్వర్లుకు జగ్గారెడ్డి స్వాగతం**

**కాశ్మీర్ వరకు కొనసాగనున్న 4,500 కి.మీ. యాత్ర**

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలనే ఆకాంక్షతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హైకోర్టు న్యాయవాది కాటూరి వెంకటేశ్వర్లు చేపట్టిన పాదయాత్ర గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాదయాత్రకు స్వాగతం పలికి, వెంకటేశ్వర్లును సన్మానించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. వెంకటేశ్వర్లు కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టి ప్రజలను కలుస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికే నాలుగు రాష్ట్రాల మీదుగా సుమారు 1,590 కిలోమీటర్లు నడిచారని, దాదాపు 30 వేల మందిని కలిసినట్లు పేర్కొన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగాలను ప్రజలకు వివరిస్తూ వెంకటేశ్వర్లు యాత్ర కొనసాగిస్తున్నారని జగ్గారెడ్డి అన్నారు. మొత్తం సుమారు 4,500 కిలోమీటర్ల మేర యాత్ర సాగనుందని, ఈ క్రమంలో రెండు లక్షలకు పైగా ప్రజలను కలవనున్నట్లు తెలిపారు. పాదయాత్ర పూర్తయిన అనంతరం వెంకటేశ్వర్లును స్వయంగా తీసుకెళ్లి రాహుల్ గాంధీని కలిపిస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.

# గణనాథుని మండపాల్లో ప్రత్యేక పూజలు

**మైసిగండిలో అన్నదాన కార్యక్రమం..**

**భక్తులతో కిటకిటలాడిన గణేష్ మండపాలు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కడ్తాల్ గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఆమనగల్ ప్యాక్స్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మైసిగండిలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు నాయకులను శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నాయకులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణనాథుని దర్శించుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలార్పూర్ సర్పంచ్ ప్రియారమేష్, మాజీ ఎంపీపీ పంత్యా నాయక్, మాజీ సర్పంచ్ తులసిరామ్ నాయక్, నాయకులు కేశని మహేష్, లయక్ అలీ, శంకర్, ప్రవీణ్ నాయక్, రాజశేఖర్ నాయక్, సన్నీ, పాండు, మండప నిర్వాహకులు, స్థానిక నాయకులు, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎం కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 17 క్రైమ్ మిర్రర్::** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం ఎన్. రాధాకృష్ణ హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉద్యోగులతో కలసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం మితివాదులు, అతివాదులు, ఇతర సబ్బండ వర్గాలు తమతమ మార్గాల్లో అద్భుతమైన పోరాటాలు చేశారని అన్నారు. నిజాం సంస్థాన పాలన నుంచి అనేక రక్తార్పణాలు, సుదీర్ఘ పోరాటాల ద్వారా స్వేచ్ఛ పొందిన తెలంగాణ ప్రాంతం, తదానంతరం ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని తెలిపారు. త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుకున్నప్పుడే పూర్వీకుల త్యాగాలకు సార్థకత చేకూరుతుందన్నారు. సింగరేణి కార్మికులుగా తమకు కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించినప్పుడే రాష్ట్ర, దేశ పురోగతికి బాటలు పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, డిజిఎం పర్సనల్ సి. హెచ్. అశోక్, సీఎంఓఏఐ జాయింట్ సెక్రెటరీ రవి, సీనియర్ పిఓ సత్యనారాయణ, ఏఐటీయూసీ జిఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ, జీఎం కార్యాలయంలోని హెచ్ఓడీలు, అధికారులు, తథా ఇతరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో సంగారెడ్డి మెడికల్ కళాశాలకు జాతీయ స్థాయి గుర్తింపు

## వైద్య విద్య, సేవలు, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి.. మంత్రి దామోదర్ రాజనర్సింహ





**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17:** రాబోయే రెండేళ్లలో సంగారెడ్డి మెడికల్ కళాశాలను వైద్య విద్య, వైద్య సేవలు, మౌలిక వసతుల పరంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేలా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి మెడికల్ కళాశాల ప్రాంగణంలో హెటిరో ఫౌండేషన్ సౌజన్యంతో రూ.1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన బాస్కెట్‌బాల్, క్రికెట్, కబడ్డీ కోర్టులు, ఓపెన్ క్రికెట్ గ్రౌండ్‌ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పారితోష్ పంకజ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం వైద్య విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. వైద్య విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెరుగుతాయని అన్నారు. విద్యార్థులు చదువులో మంచి ర్యాంకులు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.తెలంగాణలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన వైద్య సదుపాయాలతో ఆసుపత్రుల నిర్మాణం చేపడుతోందన్నారు. సుమారు రూ.500 కోట్లతో ఆధునిక సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వైద్యులుగా ఎదిగిన విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారుఅనంతరం యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను మంత్రి పంపిణీ చేశారు. సీఎస్ఆర్ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 700 మంది రోగులకు నెలకు ఒక కిట్ చొప్పున ఆరు నెలల పాటు పోషకాహార కిట్లు అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య, అదనపు కలెక్టర్ పాండు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాశరావు, ఆర్డీఓ రాజేందర్, హెటిరో ఫౌండేషన్ ప్రతినిధి సుధాకర్, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వకర్మల నైపుణ్యాలకు ఆధునిక సాంకేతికత జోడించాలి

## చేతివృత్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత... రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** చేతివృత్తిదారుల నైపుణ్యాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేసి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ.. విశ్వకర్మను చేతివృత్తులకు ఆద్యుడిగా, కళలు, శిల్పకళ, వాస్తుకళ, వివిధ నైపుణ్యాలకు ప్రతీకగా ప్రజలు కొలుస్తారని తెలిపారు. హిందూ పురాణాలు, వేద సంప్రదాయాల్లో విశ్వకర్మకు విశిష్ట స్థానం ఉందన్నారు.తరతరాలుగా తమ వృత్తి నైపుణ్యాలను, సంప్రదాయాలను కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న చేతివృత్తిదారులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారి నైపుణ్యాలను ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేయడం ద్వారా ఆర్థికంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**చేతివృత్తిదారులకు ప్రభుత్వ అండ అవసరం...**

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రాచీన కాలం నుంచి తమ శ్రమ, నైపుణ్యం, సృజనాత్మకతతో వివిధ రంగాల అభివృద్ధికి వారు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అండగా నిలవడంతో పాటు, అవసరమైన శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా చేతివృత్తిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని సూచించారు.

**సంప్రదాయ వృత్తులతో పాటు ఆధునిక నైపుణ్యాలపై దృష్టి...**

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశ్వకర్మలు ప్రాచీన కాలం నుంచే తమ అద్భుతమైన నైపుణ్యంతో కళలు, వృత్తులు, నిర్మాణ రంగాలకు విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. వారి నైపుణ్యం, కృషి, సేవలను భావితరాలకు తెలియజేయడంలో ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని అన్నారు. యువత సంప్రదాయ వృత్తుల్లోని నైపుణ్యాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా చేతివృత్తిదారుల సంక్షేమం, సంప్రదాయ వృత్తుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం, నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు, బీసీ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

## తలకొండపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను తలకొండపల్లి సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, తెలంగాణ కోసం పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ, వారి స్ఫూర్తితో ప్రజల సంక్షేమం, గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్, గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యం, వార్డు సభ్యులు పోతుగంటి కుమార్, పద్మ కిశోర్, ఇట్టామోని వెంకటేష్, మండల పత్రికా ప్రతినిధులు చంద్రశేఖర్, విష్ణు యాదవ్, వెంకట్ రెడ్డి, ఎరుకలి యాదయ్య, పద్మ విఠల్, నాయిని దేవేందర్, దుగ్గాపురం రవి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంపై పోలీసుల నిఘా..!!

## డీజే నిర్వాహకులకు మహాదేవపూర్ పోలీసుల కౌన్సెలింగ్

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతిభద్రతలను కాపాడేందుకు మహాదేవపూర్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా డీజే ఆపరేటర్లు, నిర్వాహకులకు మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు కౌన్సెలింగ్ నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా డీజేలను నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో వినియోగించవద్దని సీఐ సూచించారు. డీజే శబ్దాలతో ప్రజలు, వృద్ధులు, చిన్నారులు, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. అనంతరం డీజే ఆపరేటర్లు, నిర్వాహకులను మహాదేవపూర్ తహసీల్దార్ సమక్షంలో బైండోవర్ చేశారు. వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. నిమజ్జన వేడుకల్లో ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

## కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పట్టణంలోని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుకు చెందిన రియానాకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి గురువారం చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కల్వకుర్తి పట్టణంలో గుడిసెలు లేని పరిస్థితిని తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చీముల శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ షేక్ ఏజాస్, చిత్తరి ఎల్లమ్మ, శ్రీనివాసులు, హుమ్లీ హన్మనాయక్, మాజీ కౌన్సిలర్ చిన్న, నాయకులు దున్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు దైవ చింతన అలవరుచుకోవాలి : సర్పంచ్ రమాదేవి

## వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

## సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చవితి వేడుకలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్, సెప్టెంబర్ 17 :** గణనాథుని దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలతో పాటు గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ ఆకాంక్షించారు.మునుగోడు మండల కేంద్రంలోని 1వ వార్డు గాంధీనగర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో బుధవారం రాత్రి సర్పంచ్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతి మండపం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ ఉత్సవాల సందర్భంగా వినాయక కమిటీ,అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు నూతనంగా కొనుగోలు చేసిన సౌండ్ సిస్టమ్‌ను సర్పంచ్ రమాదేవి నరసింహా గౌడ్ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహిస్తూ, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తున్న యువజన సంఘం సభ్యులను సర్పంచ్ అభినందించారు.కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ దంపతులను అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. స్వామివారి శేషవస్త్రాలను అందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పడకల్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

## జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ దోకురి సునీత ప్రభాకర్‌రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** జాతీయ సమైక్యతా దినోత్సవం, ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని తలకొండపల్లి మండలం పడకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దోకురి సునీత ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సహకారంతో గ్రామంలో పేదలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సన్నబియ్యం, ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు సబ్సిడీపై స్పింక్లర్ పైపులు, సీసీ రోడ్లు, అండర్‌డ్రైనేజీ, ఐమాక్స్ లైట్లతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, దేశ సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఉప సర్పంచ్ రాఘవేందర్‌గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్

**వెట్టి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటం**

**మత విద్వేష రాజకీయాల కోసం చరిత్రను ఉపయోగించుకోవడం బిజెపి మానుకోవాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్**





క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భారతదేశ చరిత్రలో సామాజిక, ఆర్థిక, ప్రజాస్వామ్య హక్కుల కోసం, దోపిడికి, వెట్టి చాకిరి వ్యతిరేకంగా విముక్తి సాగిన గొప్ప ప్రజా ఉద్యమాలలో ఒకటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ అన్నారు. నిజాం పాలనలోని భూస్వామ్య వ్యవస్థలో రైతులు, కూలీలు, పేద ప్రజలు ఎదుర్కొన్న వెట్టి చాకిరీ, అక్రమ పన్నులు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా గ్రామీణ ప్రజలు సంఘటితమై పోరాటం సాగించారని తెలిపారు. గురువారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల భాగంగా సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెపట్టిన బస్సు యాత్ర భువనగిరి మండల పరిధిలోని నందనం గ్రామంలో నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు అమర జీవి కామ్రేడ్ కొల్లూరు పోచయ్య సతీమణి కొల్లూరి చంద్రమ్మ ను శాలువతో ఘనంగా సన్మానించిన అనంతరం బొల్లెపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు మాజీ పార్లమెంటు సభ్యులు అమరజీవి కామ్రేడ్ రావి నారాయణరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు తెలిపిన అనంతరం జహంగీర్ మాట్లాడుత 1946--51 మధ్య జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సంఘాలు గ్రామస్థాయిలో ఏర్పడి వెట్టికి వ్యతిరేకంగా, దున్నేవారికి భూమి అనే నినాదంతో పోరాడినారని తెలిపారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా వెట్టి చాకిరీ నిర్మూలనకు, కౌలు రైతుల హక్కుల పరిరక్షణకు, భూస్వామ్య వ్యవస్థపై చట్టపరమైన చర్యలు నాటి ప్రభుత్వము చేపట్టిందని తెలిపారు. ప్రజల ఐక్యతను మతం పేరుతో బిజెపి చీల్చడం చరిత్రకు విరుద్ధమని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని కేవలం ఒక మతానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా చిత్రీకరించడం చారిత్రక వాస్తవాలను సంకుచితం చేయడమేనని వారు అన్నారు. నాటి పోరాటం ప్రధానంగా నిరంకుశ పాలన, వెట్టి, భూస్వామ్య దోపిడీ, సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం సాగిందని పేర్కొన్నారు. బీజేపీ--ఆర్ఎస్ఎస్ శక్తులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను తమ మత రాజకీయాలకు అనుగుణంగా వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. చరిత్రలోని సంక్లిష్టమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ నేపథ్యాన్ని పక్కనపెట్టి హిందూ--ముస్లిం విభజన కోణంలో మాత్రమే చూడటం ప్రజల చారిత్రక అవగాహనను దెబ్బతీస్తుందని అన్నారు.తెలంగాణ రైతాంగ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అంటే వారి పోరాట లక్ష్యాలను కొనసాగించడమేనని జహంగీర్ తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి, కూలి, గౌరవం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య హక్కుల కోసం జరిగిన పోరాట స్ఫూర్తిని తెలిపారు. నేటి తరానికి నాటి పోరాట చరిత్రను, వారి త్యాగాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన, మనందరి పైన ఉందని అన్నారు. ఆనాడు భూమికోసం, బువ్వ కోసం, విముక్తి కోసం పోరాటం జరిగిందని నేడు అదే స్ఫూర్తితో మరొకసారి భూ పోరాటాలకు ప్రజలను సిద్ధం చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా పోరాటాల పైన తిరుగుబాటుకు ప్రజలను సమరశీల పోరాటాలను నిర్వహించడానికి సిద్ధం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్ , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్, ఎన్.పి.ఆర్.డి జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్, సిపిఎం భువనగిరి మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, సీనియర్ నాయకులు గుంట్ల శ్రీనివాస్, అనాజిపురం సర్పంచ్ రాయపురం సురేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, సిపిఎం సభ్యులు దేశపాక రవి, బొల్లెపల్లి ప్రవీణ్, ఐతరాజు కిష్టయ్య, కొండపురం పౌల్, కొండపురం నర్సింహ, కొల్లూరి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధితోనే నిజాం నిరంకుశత్వం నుండి విముక్తి కలిగించిన అమరవీరులకు నిజమైన నివాళి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) తెలంగాణ అభివృద్ధి సాధించడం మరియు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే రజాకారుల పాలన, నిజాం నిరంకుశత్వం నుండి విముక్తి కలిగించిన అమరవీరులకు మరియు పోరాట యోధులకు మనం అర్పించే నిజమైన నివాళి అని మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తెలిపారు. తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో బిజెపి ఆఫీస్ వద్ద జాతీయ జెండాని ఎగిరివేయడం జరిగింది. అధ్యక్షుడు బిక్షపతి చారి మాట్లాడుతూ మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, మన తెలంగాణ ప్రాంతానికి మాత్రం ఆ రోజే స్వాతంత్ర్యం రాలేదని, మనకి ఒక సంవత్సరం తరవాత 1948 సెప్టెంబర్ 17న వచ్చిందని, 1947 లో దేశమంతా త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుంటే, మన తెలంగాణ ప్రజలు మాత్రం నిజాం రాజు మరియు అతని అనుచరులైన రజాకార్ల అరాచకాల కింద నలిగిపోయారు. భూమి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం మన తెలంగాణ వీరులు ఎన్నో పోరాటాలు చేశారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, కుమ్రం భీం వంటి ఎందరో అమరవీరులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేశారు. తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి అని వారందరికీ జోహార్లు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జ్ఞానేశ్వర్, విశ్వవిందు పరిషత్ కార్యదర్శి కళ్లెం రాజేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, జిల్లా కార్యదర్శి కీసర హరినాథ్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు కుందనం లతశ్రీ, మాజీ కార్పొరేటర్ భీమ్ రాజ్, బిజెపి సీనియర్ నాయకులు సోమోజు నరేందర్ చారి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మీర్పేట్ అధ్యక్షుడు చిల్లంపల్లి రాజశేఖర్, మాజీ ఎంపిటిసి బొజ్జ పరమేష్ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి బూత్ అధ్యక్షులు రుద్ర వెంకటేష్ కోట్ల గోపాల్, హనుమంతు, రాంగోపాల్, అందే సత్తయ్య, మురుపోజు శివకుమార్ చారి, ఎర్రగడ్డ రమేష్ ఆకుల రాజు, అరవింద్ వెంకన్న, గణేష్, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హమారా ప్రసాద్ ను వెంటనే అరెస్ట్ చేయాలి

**అంబేద్కర్ సంగం అధ్యక్షులు ఊదరి వెంకటేష్**

క్రైమ్ మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి : చౌటుప్పల్ మునిసిపాలిటీ తంగడపల్లి లో హమారా ప్రసాద్ వాక్యాలను తీవ్రంగా కండించారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అభ్యంతరకరంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తంగడపల్లి మహనీయుల ప్రాంగణం వద్ద బహుజన నాయకుల ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియా వేదికగా అంబేద్కర్‌పై 'కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం రాస్తున్నట్లు, ఈ నెల 18న విడుదల చేయనున్నట్లు హమారా ప్రసాద్ ప్రచారం చేసుకుంటున్నారని నాయకులు తెలిపారు. అంబేద్కర్‌ను అవమానించేలా ఉన్న ప్రచారాన్ని అడ్డుకోవాలని, ఈ వ్యవహారంపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అరెస్ట్ చేయాలని,హమారా ప్రసాద్ ఫోటో కు చెప్పుల దండలు వేసి నిరసన వ్యక్తం చేసారు ఈ యొక్క కార్యక్రమంలో నాలుగవ వార్డు కౌన్సిలర్ ఉదరి యాదయ్య, 15 వ కౌన్సిలర్ గడ్డం ఇందిరా రాజరత్నం,మాజీ ఎంపిటిసి గ్యార కృష్ణయ్య , ఇప్ప వెంకటేష్, ఊదారి బాబురావు, ఉదరి గణేష్ ఉబ్బు ఉపేందర్,ఊదరి సుభాష్ , ఊదరి ప్రకాష్ , ఊదరి పెద్ద నరసింహ , ఊదరి వెంకటయ్య, ఇప్ప రాములు ,దాసరి చంద్రయ్య ,ఊదరి చంద్రయ్య, ఉబ్బు యాదయ్య దాసరి కృష్ణ ,ఉబ్బు దర్శన్ ,దాసరి నరేందర్ ,గ్యార రామకృష్ణ ,పూదారి శంకర్ ,ఉబ్బు నరేష్ ,సుక్క సురేష్ తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా అమర ప్రసాద్ గాడిని తక్షణమే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

## బ్రహ్మగిరిపై మార్మోగిన విశ్వకర్మ నామస్మరణ

**వైభవంగా జయంతి వేడుకలు.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు): ఆమనగల్లు పట్టణంలోని బ్రహ్మగిరి కొండపై గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆమనగల్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కాసోజు రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విశ్వకర్మ జయంతి వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణులు, స్వర్ణకారులు తమ వృత్తి నైపుణ్యంతో కీలక సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి తమవంతు పాత్ర పోషిస్తున్న వారి సేవలు అభినందనీయమన్నారు. విశ్వకర్మ జయంతి వేడుకలను సంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మగిరి కొండపై భక్తులతో సందడి నెలకొంది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్, మార్కెట్ చైర్మన్ యాట గీత, నాయకులు వస్పుల జంగయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి జగదీశ్వరాచారి, మహేశ్వరం శ్రీనివాసచారి, కాసోజు శంకరాచారి, దార్ల రామకృష్ణ, పోలోజి బ్రహ్మం, శ్రీనివాసులు, జగదీష్, చంద్రమౌళి, శుభాష్, వీరాచారి, ప్రవీణ్, కోడొచ్చు మధు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్వర్ణకారులు, విశ్వబ్రాహ్మణులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## తండాల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే..**

**కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం**

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: తెలంగాణ రాష్ట్రంలో తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పలు తండాల్లో కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి ఆయన పాలనను గుర్తు చేసుకున్నారు..రాష్ట్రవ్యాప్తంగా 3,146 తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని వారు తెలిపారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం ద్వారా గిరిజనులకు స్థానిక పాలనలో భాగస్వామ్యం కల్పించడంతో పాటు అభివృద్ధికి అవకాశాలు కల్పించారని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తండాలు, గిరిజన ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి ప్రజలకు కనిపించిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు కావస్తున్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పరిస్థితి "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్న చందంగా మారిందని విమర్శించారు..తండాల ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. గిరిజనుల సంక్షేమం, తండాల అభివృద్ధి కోసం గతంలో చేపట్టిన కార్యక్రమాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గోల్డ్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



గుండాల సెప్టెంబర్ 17(క్రైమ్ మిర్రర్): ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గుండాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్. హరికృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సమర్థంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చండీ రాణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ, ఏపీఎం వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, పీఆర్‌ఏ దామోదర్, గుండాల గ్రామ సర్పంచి దేవనబోయిన ఐలయ్య, ఉపసర్పంచి ఆవుల సాయి ప్రసాద్, పొడిచేటి వెంకన్నతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోదీ జన్మదిన వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



గుండాల సెప్టెంబర్ 17(క్రైమ్ మిర్రర్): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని గుండాల మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు బ్రెడ్ పంపిణీ చేశారు. మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల మురళీధర్ రెడ్డి, మండల ఇన్‌చార్జ్ కామటి కృష్ణయ్య, జిల్లా కోశాధికారి, మండల ప్రభారి గుజ్జ సోమనర్సయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు మచ్చ వివేక్ రెడ్డి, బుక్క చంద్రశేఖర్, వెంపటి సురేష్, కప్పరి నాగిరెడ్డి, ఆవుల సాయితేజ, రొయ్యల ఉపేందర్, పరమేశ్వరి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగీతతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై నిరాధార ఆరోపణ చేసిన కాంగ్రెస్ నాయకుడిని వెంటనే అరెస్టు చేయాలి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, చిన్న యాదవ్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** సామాజిక మాధ్యమాల ద్వారా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పైన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, ఆయనను వ్యక్తిగతంగా కించపరుస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్కాజ్గిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మల్కాజ్గిరి బి ఆర్ఎస్ నాయకులు మల్కాజ్గిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే గతంలో సస్పెండ్ అయిన అల్వాల్ సబ్ రిజిస్టర్ అధికారిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్న కొన్ని వాట్సప్ గ్రూప్ ల ద్వారా పదేపదే ప్రచారం చేస్తున్నారని తెలిపారు. బుధవారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూమిని నిబంధనలకు విరుద్ధంగా అల్వాల్ సబ్ రిజిస్టర్ అధికారి రిజిస్ట్రేషన్ చేశారని.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి గతంలో ఫిర్యాదు చేయగా నిబంధనలను అతిక్రమించిన అల్వాల్ సబ్ రిజిస్టర్ అధికారి పై ప్రభుత్వం చర్యలు తీసుకొని సస్పెండ్ చేసిందన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై నిరాధార ఆరోపణలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న యాదవ్, నీలం సతీష్ ఉస్మాన్



ఉపేందర్, సుధాకర్ పటేల్ బాబు, ఇస్మాయిల్, కె . శ్రీకాంత్ , శ్రీకాంత్ యాదవ్, జంగరాజు, వా. శ్రీకాంత్ శ్రీధర్ రాంబాబు లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, వహీద్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



## వలిగొండ ఉపసర్పంచ్ మలుగ మాధవిని సన్మానించిన ఉపాధ్యాయ బృందం

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** వలిగొండ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మలుగ మాధవి వెంకటేష్ దంపతులను మల్లేపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్థానిక ఉపసర్పంచ్ తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ తమ సొంత ఖర్చులతో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ లు అందిస్తూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నందుకు పాఠశాల తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఏ ఏ పి సి చైర్మన్ ఎంపీపీస్ మల్లేపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం యొక్క గొప్ప చారిత్రక నేపథ్యాన్ని, ప్రజా ఉద్యమాల స్ఫూర్తిని స్మరించుకున్నారు. అదే విదంగా అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలను అందించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

## శ్రీహర్ష కళాశాలలో వైభవంగా కుంకుమ పూజ



**మంచిర్యాల: సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్ ):** వినాయక చవితిని పురస్కరించుకుని మంచిర్యాల శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపంలో గురువారం కుంకుమ పూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ దంపతులు, మహిళా అధ్యాపకురాళ్లు ప్రత్యేక పూజల్లో పాల్గొని గణనాథుడికి కుంకుమ సమర్పించారు.ఈ సందర్భంగా వేద పండితులు కుంకుమ పూజ విశిష్టతను వివరించారు. గణేష్ నవరాత్రుల్లో కుంకుమ పూజ నిర్వహించడం వల్ల సకల శుభాలు, అష్టైశ్వర్యాలు, అఖండ సౌభాగ్యం సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసమన్నారు. గణనాథుడిని నామస్మరణ చేస్తూ కుంకుమ సమర్పించి పూజించడం ద్వారా విఘ్నాలు తొలగుతాయని తెలిపారు. నవరాత్రుల్లో కుంకుమ పూజకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు.ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పోటు మనోహర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అరెల్లి అనిత, అధ్యాపకురాళ్లు మానస, దివ్య, శ్రావణి, విజయ, చైతన్య, మహిళా భక్తురాళ్లు, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.



జిహెచ్ఎంసి 62వ డివిజన్ బాలాపూర్ పరిధిలోని శ్రీరామ యూత్ అసోసియేషన్, పవర్ యూత్ అసోసియేషన్, స్కై యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు టీపీసీసీ సెక్రెటరీ యేలిమెటి అమరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వినాయక భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా సంఘాల ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు.

**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

## జిల్లా వక్ఫ్ పరిరక్షణ సమన్వయ కమిటీ సభ్యునిగా న్యాయవాది హుస్సేన్ నియామకం

**దిల్ కుష్ నగర్ మసీద్ ప్రాంగణంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** జిల్లా వక్ఫ్ పరిరక్షణ, సమన్వయ కమిటీ సభ్యునిగా ప్రశాంత్ నగర్ కు చెందిన (సీనియర్ ముస్లిం న్యాయవాది) హుస్సేన్ నియామకమయ్యారు. ఈ నియామక పత్రాన్ని తెలంగాణ ప్రభుత్వ జిల్లా కలెక్టర్ ద్వారా నియామక పత్రాన్ని అందజేశారు. గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో గల దిల్ కుష్ నగర్ లోని మసీద్ ప్రాంగణంలో ఆస్ బెస్ట్ ఆస్ కాలనీ జనరల్ సెక్రటరీ ఎండి మహమ్మద్, ముస్లిం సోదరులతో కలిసి హుస్సేన్ ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కు మైనార్టీ అధ్యక్షునిగా సేవలందిస్తున్నానని, అలాగే ఈ పదవి రావడానికి కారణమైన పెద్దలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలను అప్పజెప్పినందుకు ముస్లిం సోదరులందరికీ ఏకతాటిపై ఉంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈద్ గా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, హకీమ్, షేక్ బషీర్, యూనిస్, ముస్లిం కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జగద్గిరిగుట్టలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18 (క్రైమ్ మిర్రర్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ కులబంధువులు, భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎంపీ ఈటల రాజేందర్, మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, బీజేపీ నాయకులు శేఖర్ యాదవ్, రుద్ర అశోక్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే గుట్ట విశ్వబ్రాహ్మణ పెద్దలు బిక్షపతి చారి, బ్రహ్మచారి తదితరులు పాల్గొని యజ్ఞ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.ఆలయ కమిటీ సభ్యుల సమన్వయంతో యజ్ఞ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ హనుమంత చారి, అధ్యక్షులు శ్రీనివాస్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు చారి, ప్రధాన కార్యదర్శి మనోహర్ చారి, ఉపాధ్యక్షులు తిరుపతి చారి, శ్రీశైలం చారి, కోశాధికారి రమేష్ చారి, వేణుగోపాల్ చారి, సభ్యులు సదానందం, రమణాచారి, భరత్ చారి, మధు చారి, ఏ. మధు చారి తదితరులతో పాటు మహిళా మణులు, కులబంధువులు, వివిధ కాలనీలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడేందుకు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

### మూసాపేట్ డివిజన్ లో బిఆర్ఎస్ బూత్ స్థాయి ఏజెంట్లతో ఎస్ఆర్ఐ ప్రక్రియపై సమీక్ష సమావేశం

### మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూమ్ శ్రవణ్ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** మూసాపేట్ డివిజన్ పరిధిలో గల ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడేందుకు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలమేరకు మూసాపేట్ డివిజన్ లో బిఆర్ఎస్ బూత్ స్థాయి ఏజెంట్లతో మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ సర్ ప్రక్రియ మీద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు వచ్చిన ఓటర్ల ఇళ్ళకు స్వయంగా వెళ్లి, వారికి ఆ నోటీసులు ఖచ్చితంగా అందేలా చూసే పూర్తి బాధ్యతను బి ఎల్ ఓ లు బాధ్యత తీసుకోవాలని, అంతే కాకుండా, సదరు ఓటర్లు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు వీలుగా, నోటీసులకు సమాధానంగా తిరిగి సమర్పించాల్సిన అవసరమైన అన్ని ధృవ పత్రాలను సేకరించి, వాటిని సకాలంలో



అధికారులకు అందజేసేలా బిఎల్వోలు దగ్గరుండి సహాయం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మాజీ ప్రధాన కార్యదర్శి తిరుపతి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :తెలంగాణ విమోచన దినోత్సవం (ప్రజా పాలనా దినోత్సవం) పురస్కరించుకుని కెపిహెచ్బి కాలనీ 5 వ ఫేస్ లో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సగౌరవంగా వందనం సమర్పించారు. తెలంగాణ విమోచన, విలీన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకుని, వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల స్వేచ్ఛ, సమానత్వం అత్యంత కీలకమైనవని, అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి



జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రులను జరుపుకోవాలి

### ఏసిపి నరేష్ రెడ్డి, కూకట్ పల్లి సిఐ డి స్వామి గౌడ్)

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథం దగ్గరికి ప్రత్యేక పూజలకు ఏసిపి నరేష్ రెడ్డి, కూకట్ పల్లి సిఐ డి స్వామి గౌడ్, ఎస్సై చంద్రశేఖర్, నర్మదా ముఖ్య అతిథులుగా హాజరై భారీ గణనాథుని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏసీ పి, సిఐ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో భక్తులు, మహిళలు, పిల్లలు, కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని గణనాథుని పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. కాలనీవాసులకు కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు ఆఫీసర్స్ కు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జే పురంధర్ రెడ్డి, యూత్ కమిటీ సభ్యులు శాలువలతో సన్మానం చేసి సీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు నందు, అశ్విత్, రిత్విక్, కళ్యాణ్, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, సుధాకర్, ప్రసాద్, చంగల్ రెడ్డి, కెవి రావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతిని పూజించడం అభినందనీయం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్):** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతులను పూజించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి అన్నారు. వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నెంబర్ 19సి బ్లాక్ లో రాపిడ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులు శ్రీ విఘ్నేశ్వర స్వామి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు మహాగణపతి స్వామి వారి ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరూ, ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, మాయ రాజయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, నరేందర్ గుప్తా, డాకురి అక్కిరెడ్డి, స్వామి, నాగరాజు, పవన్ కుమార్, సంతోష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మహేష్, రాజు, రవి కుమార్, చల్ల పవన్ రెడ్డి ఇతర నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.



# విద్యార్థుల మృతికి రత్నపురి పాలిటెక్నిక్ ప్రగాఢ సంతాపం

## వినాయక నిమజ్జనంలో విషాద ఘటనపై కళాశాల యాజమాన్యం దిగ్భ్రాంతి

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17: వినాయక నిమజ్జనం సందర్భంగా జరిగిన విషాద ఘటనలో ఆరుగురు విద్యార్థులు మృతి చెందడంపై రత్నపురి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజ్ ఆఫ్ పాలిటెక్నిక్ యాజమాన్యం ప్రగాఢ సంతాపం తెలిపింది. మృతుల్లో ఐదుగురు తమ కళాశాల విద్యార్థులు కావడంతో యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని కళాశాల యాజమాన్యం తెలిపింది. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించింది. ఈ సందర్భంగా కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆండోలు రఘు మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అండగా ఉంటారని తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.



# విశ్వకర్మ యజ్ఞం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంపొందింప చేస్తుంది

## బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజు నగర్‌లో శ్రీ హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ విశ్వకర్మ భగవానుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. విశ్వకర్మ యజ్ఞం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యతను చాటుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జయరాములు చారి, బాలకృష్ణ చారి, మొనప్ప చారి, కృష్ణ చారి, ప్రభాకర్ చారి, బ్రహ్మయ్య చారి, దత్తాత్రి చారి, అనిల్ చారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు జెరిపోతుల రవీందర్ రావు, కె ఎస్ ఎన్ రెడ్డి, సుజాత గౌడ్, రంగంపేట్ శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్

**బాలానగర్, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్)** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ బ్రిడ్జి రహదారి వద్ద, మాధవి నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అదే సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఫతేనగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయంలో కాంచి మహేందర్ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో మరింత కాలం దేశానికి సేవలందించాలని, దేశాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లే శక్తిని అమ్మవారు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నసీర్, బాలేష్, సురేష్, అశోక్, శివ, అరవింద్, రవి, రాధేశ్యామ్, ఉష,



సునీత, లక్ష్మి, రఘు, వినీత్, కమల్, రాజు, బాలరాజ్, శ్రీనివాస్, గోపాల్, బన్నీ తదితర ఫతేనగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగ జాన్సీకి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు

## ఆంగ్ల బోధనలో విశిష్ట సేవలకు గుర్తింపు

వెంకటాపూర్ (రామప్ప), క్రైమ్ మిర్రర్, సెప్టెంబర్ 17: సుదీర్ఘకాలంగా ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా విశిష్ట సేవలందిస్తూ, ఎంతోమంది విద్యార్థులను విద్యా, సాంస్కృతిక, నైతిక విలువలతో తీర్చిదిద్దిన నాగ జాన్సీ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. నాగ జాన్సీ గారు లిస్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)లిగా 26-10-1998న ఉద్యోగంలో చేరి, దాదాపు 29 సంవత్సరాల సుదీర్ఘ సేవను అందిస్తున్నారు. ఆమె తన తొలి నియామకంలో నెక్కొండ మండలంలోని కొంపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధుల్లో చేరారు. అనంతరం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో సేవలందించి, 2022లో ములుగు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చారు. 2024--25 విద్యా సంవత్సరంలో బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా అదనపు బాధ్యతలు స్వీకరించి, పాఠశాలను సమర్థవంతంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యా ప్రగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేశారు. ఆమె మార్గదర్శకత్వంలో ఎంతోమంది విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి అభినందనలు పొందారు. విద్యాబోధనతో పాటు ఉపాధ్యాయ సంఘ కార్యక్రమాల్లోనూ నాగ జాన్సీ చురుకుగా పాల్గొన్నారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఇలూటా) మండల అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఆంగ్ల భాషా బోధన అభివృద్ధికి, ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాల పెంపునకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్



అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బెస్ట్ టీచర్ అవార్డును కూడా అందుకున్నారు. తాజాగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా నాగ జాన్సీని ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. గౌరవ పంచాయతీరాజ్, స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనిత సీతక్క చేతుల మీదుగా ఆమెకు ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, దాదాపు 2,000 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ఇంగ్లీష్ ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు నాగ జాన్సీకి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఏ. సిద్ధార్థ రెడ్డి నాగ జాన్సీని అభినందించి, ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంగ్ల బోధనలో ఆమె చేస్తున్న సేవలను, విద్యార్థుల అభ్యున్నతికి అందిస్తున్న కృషిని ప్రశంసించారు. ఒక ఉత్తమ ఉపాధ్యాయుడు కేవలం పాఠ్యపుస్తకాలను బోధించడానికే పరిమితం కాకుండా, విద్యార్థులకు జీవిత విలువలు, సాహిత్యాభిరుచి, సంస్కారం, బాధ్యత, క్రమశిక్షణ వంటి అంశాలను నేర్పి మంచి పౌరులుగా తీర్చిదిద్దుతారు. ఈ విషయంలో నాగ జాన్సీ విశేష కృషి చేస్తున్నారని సహచర ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యతో పాటు విలువలను అందిస్తూ భావితరాలకు మంచి పౌరులను అందించేందుకు ఆమె చేస్తున్న కృషికి గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు లభించడం పట్ల ఇలూటా (English Language Teachers Association) తరపున ఇంగ్లీష్ ఉపాధ్యాయులందరూ హర్షం వ్యక్తం చేసి, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నాగ జాన్సీకి లభించిన ఈ పురస్కారం ఆమె వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా, ఆమె అందించిన సుదీర్ఘ సేవలకు, ఆంగ్ల భాషా బోధన పట్ల ఆమెకున్న అంకితభావానికి దక్కిన గౌరవంగా ఉపాధ్యాయ వర్గాలు అభివర్ణించాయి.





# తెలంగాణ చరిత్ర ప్రపంచానికే ఆదర్శం

## బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ భూదేవి హిల్స్ కాలనీలో జాతీయ జెండాను బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందినటువంటి రోజు సెప్టెంబర్ 17 వ రోజు అన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశంలో స్వాతంత్రం వచ్చి దేశ ప్రజలందరూ సంబరాలు జరుపుకుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిజామాధీనంలో బందీలైన పరిస్థితి అన్నారు. అలాంటి పరిస్థితుల్లో అప్పటి భారత హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నవాబ్ మెడలు వంచి 1948 సెప్టెంబర్ 17న తెలంగాణను భారత్ లో అంతర్భాగం చేసి ప్రజలకు విముక్తి కల్పించి స్వేచ్ఛ వాయువులను అందించారని అన్నారు. అందుకే తెలంగాణ చరిత్ర ప్రపంచానికే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, తెలంగాణ అభిమానులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ఇంచార్జ్ గా చింతల రాఘవేందర్ ముదిరాజ్ నియామకం



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బీజేవైఎం రాష్ట్ర వ్యాప్తంగా సంస్థాగత బలోపేతం కోసం జిల్లాల ఇంచార్జుల నియామకంలో భాగంగా, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల రాఘవేందర్ ముదిరాజ్ ని ములుగు జిల్లా ఇంచార్జ్ గా నియమిస్తూ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందేకి, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లాలో బీజేవైఎం ను గ్రామ స్థాయి వరకు బలోపేతం చేసి, యువత సమస్యలపై పోరాటం చేస్తామని, "ఫీజు బకాయి - బిజెపి లడాయి" లాంటి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తామని ఆయన పేర్కొన్నారు. యువతను బీజేపీ వైపు ఆకర్షించేందుకు, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు డిజెఎఫ్ రాష్ట్ర మహాసభలకు ఆహ్వానం

### అక్టోబర్ 7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలు

### మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు

### రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు రామని అశోక్



సంగారెడ్డి, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17: దళిత జర్నలిస్టుల ఫోరం (DJF) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను DJF రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ ఆధ్వర్యంలో గురువారం ఆహ్వానించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో DJF నాయకులు మహాసభల నిర్వహణ, లక్ష్యాలు, డిమాండ్లను ఎమ్మెల్యేకు వివరించారు. పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్‌లోని PSR గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దళిత జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం మహాసభల్లో పలు డిమాండ్లతో తీర్మానాలు చేయనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. దళిత జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అర్హులందరికీ అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, కుటుంబ సభ్యులకు పరిమితి లేని వైద్య సదుపాయం, ఉచిత బస్, రైలు పాసులు అందించాలని కోరారు. దళిత జర్నలిస్టులకు అభయహస్తం కింద రూ. 12 లక్షలు, అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, నిరుద్యోగభృతిగా నెలకు రూ. 15 వేలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవులు, ప్రెస్ అకాడమీ చైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరారు. మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు, మేధావులు, ప్రజా సంఘాలు సహకరించాలని డిజెఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, కోశాధికారి ఎర్రోళ్ల సంపత్ కుమార్, హెచ్. దాసు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శుక్రవారం 18-9-2026

# బాలానగర్‌లో వేడుకగా 'ప్రజాపాలన దినోత్సవం...





## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### రాష్ట్రంలో 1.05 కోట్లకు చేరిన రేషన్ కార్డులు

### కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**బాలానగర్, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బాలానగర్ డివిజన్‌లో ఉత్సాహంగా సాగింది. సెప్టెంబర్ 17 'ప్రజాపాలన దినోత్సవం' పురస్కరించుకుని బాలానగర్ ప్రధాన రహదారిపై కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్-చార్జ్, ఖమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బండి రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వినాయకనగర్ రేషన్ షాప్ వద్ద ఏఎస్ఓ కళ్యాణ్ తో కలిసి అర్హులైన లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి సులభంగా, వేగంగా అందాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు, అక్రమాలకు తావులేకుండా సురక్షితమైన, ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులను రూపకల్పన చేసినట్లు వెల్లడించారు. ఈ కార్డులు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**రాష్ట్రంలో 1.05 కోట్లకు చేరిన రేషన్ కార్డులు: ఏఎస్ఓ కళ్యాణ్**

ఏఎస్ఓ కళ్యాణ్ కార్యక్రమంలో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. దీనిద్వారా అదనంగా 61.09 లక్షల మందికి ఆహార భద్రత లభించిందన్నారు. కొత్త కార్డుల మంజూరుతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.05 కోట్లకు చేరుకుందని, తద్వారా మొత్తం 3.42 కోట్ల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధి చేకూరనుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏ-బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పుష్పారెడ్డి, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు పులి శివకుమార్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, అధికార ప్రతినిధి మధుమోహన్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఎరుపుల మహేందర్, సదా గౌడ్, జల్లా శివ, బి.ఎస్.ఎస్. కుమార్, రేణుక, పద్మావతి, శ్వేత, ఊర్మిళ, సాయి భారతి, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

### అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** వినాయక చవితి శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్, కాకతీయ కాలనీ, దత్తాత్రయ నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వినాయక కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ, శంషిగూడ డివిజన్ ప్రజలందరూ వినాయక చవితి పండుగను కలిసి కట్టుగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ వినాయక చవితి శు భాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ మహాగణపతికి ప్రత్యేక పూజలు

### భారీగా అన్నప్రసాద వితరణ



నిజాంపేట్, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్): నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ అలిఫ్ సర్కిల్ సమీపంలో కొలువుదీరిన మహాగణపతి ద్వితీయ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం విఘ్నేశ్వరునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం ప్రాంగణంలో భక్తులకు భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు.?ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతీరెడ్డి) ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించి, అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులందరిపై గణనాథుని కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ రెడ్డి, శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్, హరీష్, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## అశోక్‌నగర్‌లో సమస్యలకు పరిష్కారం

### రోడ్డు, హైమాస్ట్ దీపానికి మరమ్మతులు

### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: కౌన్సిలర్ శ్రీదేవి



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు అశోక్‌నగర్‌లో చాలాకాలంగా మరమ్మతులకు నోచుకోని రహదారికి ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. స్థానిక కౌన్సిలర్ పల్లె శ్రీదేవి రాజన్న సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. వార్డులో పనిచేయకుండా ఉన్న హైమాస్ట్ దీపంతో రాత్రివేళల్లో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె వెంటనే స్పందించి విద్యుత్తు సిబ్బందితో మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీదేవి మాట్లాడుతూ.. వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పల్లె రాజు, బోనగిరి రవీందర్, ఇబ్రహీం, రామిల్ల శ్రీనివాస్, సురేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్):** షాపూర్‌నగర్‌లోని హెచ్ఎంటీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ సొసైటీ కమ్యూనిటీ హాల్‌లో వినాయక నవరాత్రుల సందర్భంగా గురువారం భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయకుని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి, క్రమబద్ధంగా అన్నప్రసాదాన్ని అందించారు. అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులకు, అన్నదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముందొచ్చి మేము వినాయకుని యొక్క కృపకు ముందుంటామని అన్న ప్రసాదం పెట్టడం జరిగింది. అన్న ప్రసాదం దాతలు, రాంబాటి, పరుశురాం, ఏకాంబరం గుప్త, భవాని జువెలర్స్, సజన్‌లాల్ బాటి, అన్నదాతలుగా సహకరించారు. వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ వినాయకుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు సేవాభావాన్ని చాటుతున్న నిర్వాహకులను స్థానికులు అభినందించారు.



## డిజెఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి దామోదర నర్సింహారాజ

### అక్టోబర్ 7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలకు మంత్రి కి ఆహ్వానం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17:** దళిత జర్నలిస్టుల ఫోరం (డిజెఎఫ్) ఆధ్వర్యంలో అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ ఆవిష్కరించారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు రామని అశోక్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలిసి మహాసభలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహాసభల లక్ష్యాలు, నిర్వహణ, డిమాండ్లను మంత్రికి వివరించారు. పోతిరెడ్డిపల్లి ఎక్స్ రోడ్‌లోని పిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

దళిత జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం మహాసభల్లో పలు తీర్మానాలు చేయనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. దళిత జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, అర్హులందరికీ అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ఉచిత విద్య, కుటుంబ సభ్యులకు పరిమితి లేని వైద్య సదుపాయం, ఉచిత బస్, రైలు పాసులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అభయహస్తం కింద రూ.12 లక్షలు, అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, నిరుద్యోగభృతిగా నెలకు రూ.15 వేలు అందించాలని కోరారు. సీనియర్ దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవులతో పాటు ప్రెస్ అకాడమీ ఛైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులు, మేధావులు, ప్రజా సంఘాలు సహకరించాలని డిజెఎఫ్ నాయకులు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండును డిజెఎఫ్ నాయకులు మహాసభలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ సలహాదారు మీనంపల్లి కిషన్ రావు, జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, జిల్లా ఉపాధ్యక్షుడు దానం మోహన్, కోశాధికారి ఎర్రోళ్ల సంపత్ కుమార్, హెచ్. దాసు తదితరులు పాల్గొన్నారు.





## అమరుల త్యాగాలు మరువలేనివి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 17:** తెలంగాణ విమోచన కోసం అనేక మంది తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడారని, వారి త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని బీజేపీ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్‌కుమార్ అన్నారు. ఉమర్‌ఖాన్‌గూడ (సంఘీ)లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలత అనిల్‌కుమార్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు, అణచివేతను ఎదుర్కొన్నారని, ఆ పరిస్థితులకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చూపిన పోరాట స్ఫూర్తి గొప్పదన్నారు. చీకటి రాజ్యాన్ని తలపించిన అప్పటి పరిస్థితుల్లో ప్రజల కష్టాలను అర్థం చేసుకుని, ఆ అణచివేతకు వ్యతిరేకంగా సాగిన పోరాటానికి భారత ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి దృఢమైన నాయకత్వం, చొరవతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడానికి మార్గం సుగమమైందని తెలిపారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన చారిత్రక ఘట్టమని, ఈ రోజును కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా తెలంగాణ విమోచన కోసం పోరాడిన యోధుల త్యాగాలను స్మరించుకునే రోజుగా భావించాలని అన్నారు. వారి ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తిని నేటి తరం తెలుసుకోవడంతో పాటు భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీలత అనిల్ కుమార్ పేర్కొన్నారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, జాతీయ సమగ్రతను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వొమ్మాముల లక్ష్మారెడ్డి, తూల శంకరయ్య గౌడ్, బండారు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రామ్ మందిర్ గణపతి వేడుకల్లో అలరించిన సంగీత విభావరి

### భక్తి గీతాలతో ఆకట్టుకున్న సినీ నేపథ్య గాయకులు

### డోలక్ వాయిస్తూ భజన పాటలు పాడిన జగ్గారెడ్డి

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 17: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి రాంనగర్ రామ్ మందిర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం రాత్రి ఘనంగా సంగీత విభావరి నిర్వహించారు. ప్రముఖ సినీ నేపథ్య గాయకులు భక్తి గీతాలు ఆలపించి భక్తులను అలరించారు. అంతకుముందు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గణపతి మండపంలో డోలక్ వాయిస్తూ భజన పాటలు పాడారు. భక్తి గీతాలు, భజన పాటలతో రామ్ మందిర్ ప్రాంతం ఆధ్యాత్మిక సందడితో మార్మోగింది. గురువారం తెల్లవారుజాము వరకు సంగీత విభావరి అట్టహాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జగ్గారెడ్డితో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, జయారెడ్డి, పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొని సంగీత విభావరిని ఆస్వాదించారు.






Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.